# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి వారి

సంచిక : నవంబర్ 2022



గాన గంధర్వుడు, పద్మశ్రీ గ్రహీత

**శ్రీ ఘంటసాల వేంకటేశ్వర రావు గారి**

**శత జయంతి**

**(1922 – 2022)**



**Telugu Jyothi**
NOV 2022

A Literary Magazine from
**Telugu Fine Arts Society**

తెలుగు కళా సమితి
**Telugu Fine Arts Society**
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
New Jersey, USA


**Grand Sponsors**
NATS · UBLOOD · JAI SWARAAJYA TV · BHOG

# TFAS
# Deepavali Sambaralu



**Special Guest:**
Actress **Geetha**



**Special Guest:**
Hero **Prince**

**Saturday, 19th November 2022,**
**3pm EST onwards**

**Venue: J.P. Stevens High School**
**855 Grove Avenue, Edison,**
**New Jersey 08820**

## Grand Musical Entertainment

శ్రీ నందమూరి తారక రామారావు,
శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు,
శ్రీ మాధవపెద్ది సత్యం,
శ్రీ సాలూరి రాజేశ్వరరావు గార్ల శత జయంతి
ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు



**Anudeep Dev**
Cine Playback Singer



**Sruthi Ranjani**
Cine Playback Singer



పసందైన తెలుగు
వంటకాలతో
విందు భోజనం

**Ticket Fee:**
Members: $12 | Non-Members: $15
Family of 4: $40 | VIP Ticket: $50

Register: https://tinyurl.com/tfas2022deepavalisambaralu



**Guest :**
Dr Meegada Ramalinga Swamy



**Anchor :**
Srilakshmi Kulakarni

DIGITALAYA • +91-9246578478

**Sponsors**
NEW YORK LIFE · TANA · NATA · ATA · SPB · MOVERS.Com · TeluguPeople Foundation · Systech Corp · Finacle Soft · VASAVI DEVELOPERS USA · WHITE MARSH DEVELOPERS · VKEventsNJ · HSK TECHNOLOGIES · LAKSAN · SOMIREDDY LAW GROUP · PRINCETON IT SERVICES · LOVI REALTY GROUP

**For additional information:**

Madhu Rachakulla: (201) 312 1305
Srinivas Cheruvu: (732) 447 6686
Jyothi Kamarasu: (609) 578 8606
Anu Dasari: (908) 907 1502
Bindu Yalamanchili: (908) 240 3167
Venkata Satya Tata: (973) 985 3409
Ravi Annadanam: (917) 355 5503
Sudha Devulapalli: (732) 331 9313
Naga Mahendar Velishala: (732) 429 6025

**Media Partners:**
mana tv HD · TV5 NEWS · TV9 తెలుగు · GK TV · TV ASIA TELUGU HD · TNI · TELUGU NRI RADIO · SUNRISE TV · JSW TV · JAI SWARAAJYA TV · US 1 TELEVISION · SAKSHI TV

# తెలుగు కళా సమితి
# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
New Jersey, USA

## సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

# Happy New Year

# 2023

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
9 Yardley Ct, Franklin Park, NJ 08823: **http://www.tfas.net**



**Board of Trustees 2022-2024**

**President**
Madhu Rachakulla
*president@tfas.net*

**Vice President**
Anuradha Dasari
Bindu Yalamanchili
*vicepresident@tfas.net*

**Membership Services**
Jyothi Kamarasu
*membership@tfas.net*

**Secretary**
Ravi Annadanam
*secretary@tfas.net*

**Treasurer**
Srinivas Cheruvu
*treasurer@tfas.net*

**Community Services**
Venkata Satya Prabhakara Murthy Tata

**IT Services**
Naga Mahendar Velishala
*it@tfas.net*

**Youth Services**
Sudha Devulapalli
*youth@tfas.net*

**Advisors**
Dr. Hari Eppanapally
Radha Kasinadhuni
Dr. Satyaveni Rao
Seshu Tatikatla

**Telugu Jyothi**
Vignan Kumar Utukuri
Editor


## అధ్యక్షుని కలం నుండి



తెలుగు కళా సమితి సభ్యులకు , శ్రేయోభిలాషులందరి కి దీపావళి శుభాకాంక్షలు .

భారతీయ పండుగలలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. మీరందరు ఈ పండగను ఆనందంగా జరుపుకున్నారని భావిస్తున్నాను. ఈ సంవత్సరంలో ఎడిసన్ నగరం, జె పి స్టీవెన్స్ హైస్కూల్ లో న్యూజెర్సీ తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో 2022 నవంబర్ 19 వ తేదీన (శుభకృతు నామ సంవత్సర) దీపావళి వేడుకల్ని ఆనందోత్సాహాలతో నిర్వహించబడింది.

అంగరంగ వైభవంగా, కన్నుల విందుగా జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది తెలుగు వారు పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రముఖ సినీ నటీమణి శ్రీమతి గీత గారు, వర్ధమాన హీరో శ్రీ ప్రిన్స్ గారు మరియు ప్రముఖ కవి శ్రీ మీగడ రామలింగ స్వామి ఈ కార్యక్రమానికి అతిథులు గా విచ్చేశారు. ఈ తెలుగు కళా సమితి వారి దీపావళి వేడుకలలో శ్రీ సాలూరి రాజేశ్వరరావు గారు, శ్రీ మాధవపెద్ది సత్యం గారు, శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారు మరియు శ్రీ నందమూరి తారక రామారావు గార్ల శతజయంతి సందర్భంగా ప్రదర్శించిన కార్యక్రమాలు అందరిని అలరించాయి తరువాత శ్రీ అనుదీప్ మరియు శృతి రంజని గారు పాడిన పాటలను అందరూ ఆస్వాదించారు. దీపావళి సందర్భంగా జరిగిన సాంస్కృతిక మరియు క్రీడా పోటీలకు విశేష స్పందన లభించింది.

2023 సంవత్సరంలో జనవరి 22వ తేదీన సంక్రాంతి సంబరాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వంటల పోటీలు, ముగ్గులు, బొమ్మల కొలువులు, అనేక నృత్య సంగీత కార్యక్రమాలు నిర్వహించబోతున్నాము. ఈ సంబరాలకు అందరూ వచ్చి మన చిన్నారులను ఆశీర్వదించాలని కోరుతున్నాను. మీ అందరి సహాయ సహకారాలతో మరిన్ని చక్కటి కార్యక్రమాలు చేయాలనీ మా సంకల్పం. మీ సద్విమర్శలని, సలహాలని పంపించాలని నా మనవి .


**రాచకుళ్ళ మధు.**
ఆధ్యక్షులు, తెలుగు కళా సమితి
201-312-1305

# సంపాదకీయం

ఏ రచయితతో మాట్లాడినా తెలుగుకి ఆదరణ తగ్గిపోతున్నదన్న ఆవేదనే వినిపిస్తుంది. తెలుగు రచనలు పత్రికలు తగ్గిపోతున్నాయి, తెలుగు చదివే వాళ్ళే కొఱవైపోతున్నారన్న బాధే కనిపిస్తుంది. కానీ 'రచన' పత్రిక వ్యవస్థాపకులు సంపాదకులు విన శ్రీశాయి గారి ఉద్దేశ్యం దీనికి విరుద్ధంగా ఉన్నది. రచన పత్రికకి రచన ప్రచురణలకి ఆదరణ ఏమీ తగ్గ లేదన్నారు. అంతే కాదు రచన పత్రిక Silver Jubilee కి తాము ప్రచురించిన ప్రత్యేక సంచికకి అమితంగా ప్రోత్సాహం లభించిందన్నారు.

మఱో రకంగా చూస్తే తెలుగు రచనలకి పోటీలు, బహుమానాలు కూడా ముమ్మరంగానే కనిపిస్తున్నాయి. కలశపూడి శ్రీనివాస రావు గారు నిర్వహించే 'సాహిత్య సమాచార కలశం' WhatsApp group లో ప్రతి వారం ఒకటి రెండు పోటీల ప్రకటనలు కనిపిస్తున్నాయి. లక్ష రూపాయల వఱకూ బహుమానాల ప్రకటనలు కూడా కనిపిస్తాయి.

అంతే కాదు ఏ సాహితీ సభ జఱిపినా, ఏ నాట్య ప్రదర్శన ఏర్పాటు చేసినా, ఏ సంగీత కచేరీ చేయించినా ఎవరో ఒకరి భూరి విరాళాలు లేకుండా ఖర్చులు కూడా రావు. అంతెందుకు మన తెలుగు కళా సమితి సభలు ఏవైనా సరే దాతల సహాయంతోనే జఱుగుతాయి. కేవలం ప్రవేశ రుసుము తో నిర్వహించాలంటే 'తగులు ఖాతా' నే శరణ్యం.

ఏదైనా సరే pdf లాగా సాధ్యమైనంత వఱకూ ఉచితంగా చదివాలనుకునే మన రోజుల్లో ఈ కవితలు ఎవరు చదువుతున్నారు అన్న ప్రశ్నకి సమాధానం వెతికే కన్నా, తెలుగు సాహిత్యానికి 'మహా రాజ పోషకులు' పుష్కలంగా ఉన్నారు అని తృప్తి పడవచ్చుననిపిస్తున్నది. నిజానికి ఆలోచిస్తే మన సాహిత్యానికి స్వర్ణ యుగం అనుకునే కృష్ణ దేవరాయల కాలంలో అష్ట దిగ్గజాల కవితలు చదివగలిగిన వాళ్ళెంతమందీ, చదువు మాట సరే సరి కేవలం విని అర్థం చేసుకునే వాళ్ళైనా ఎంతమందీ అనిపిస్తుంది. అసలా కాలంలో అక్షరాస్యతే ఎక్కువగా ఉండేది కాదు కదా.

కాబట్టి ఏ కాలంలోనైనా సామాన్య ప్రజానీకం కొన్నా కొనకపోయినా ఆదరించే మహారాజులు ఉన్నంత కాలం సాహిత్య దీపం వెలుగుతూనే ఉంటుందీ అన్న ఆశాభావం స్వకుచమర్దనం అనిపించినా అట్టే తప్పు కాదేమో అనిపిస్తుంది.


## సంపాదక వర్గం

**ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (Editor), ఉప్పల అనంత సుధాకర్, తాడేపల్లి కుమార్,**

**బొగ్గవరపు లవకుశ, తిప్పాభొట్ల రవిశంకర్, తోడుపునూరి శ్రీనివాస్**

## BOT Representatives

**తాతా సత్య, దాసరి అను**

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షుని కలం నుండి | 4 |
| సంపాదకీయం | 5 |
| 2022 దీపావళి పోటీలలో బహుమతుల వివరాలు | 7 |
| జాతి రత్నం .. సింగరాజు శ్రీనివాస రావు | 8 |
| ఆచార్య .. కాకు శివ కుమార్ | 9 |
| ఆకు పచ్చ తోట .. నాగ జ్యోతి శేఖర్ | 15 |
| శక్తి .. కందూరి సన్యాసి రావు | 16 |
| ప్రేమగీతం .. రాంభక్త పద్మావతి | 20 |
| ఆమె మృత్యువును జయించింది .. మరోరోజు సూర్య ప్రసాద్ | 21 |
| వైద్యుని తపన .. డా॥ రమ్యశ్రీ | 32 |
| కరోనాకి వైద్యం .. డా॥ రమ్యశ్రీ | 32 |
| ఈ అబ్బాయిల గతి ఇంతేనా? .. కౌండిన్య తిలక్ | 33 |
| ఆఖరి కోరిక .. సనాతని వెంకు | 36 |


Opinions expressed in this volume are those of the authors and not of TFAS.

## 2022 దీపావళి పోటీలలో బహుమతుల వివరాలు

### బహుమతి పొందిన కథలు

- మొదటి బహుమతి ($100/-): కాకు వెంకట శివ కుమార్ గారు వ్రాసిన 'ఆచార్య'
- రెండవ బహుమతి ($50/-): మరోజు సూర్య ప్రసాద్ గారు వ్రాసిన 'ఆమె మృత్యువును జయించింది'

### బహుమతి పొందిన కవితలు

- మొదటి బహుమతి ($100/-): శింగరాజు శ్రీనివాసరావు గారు వ్రాసిన 'జాతిరత్నం'
- రెండవ బహుమతి ($50/-): దొండపాటి నాగజ్యోతి శేఖర్ గారు వ్రాసిన 'ఆకుపచ్చని తోట'

### ప్రచురణకి ఎంచుకున్న మిగతా కథలు

- కందూరి సన్యాసి రావు గారు వ్రాసిన 'శక్తి'
- కౌండిన్య తిలక్ గారు వ్రాసిన 'ఈ అబ్బాయిల గతి ఇంతేనా'
- పి వి మంగారత్నం గారు వ్రాసిన 'కాలం కడలిలో.. '
- యం. రమేష్ కుమార్ గారు వ్రాసిన 'రాతి మెట్లు'
- ఎమ్. సుగుణ రావు గారు వ్రాసిన 'నాగిని'
- శింగరాజు శ్రీనివాసరావు గారు వ్రాసిన 'నేస్తాలు'
- శింగరాజు శ్రీనివాసరావు గారు వ్రాసిన 'కుసుమ'
- జి వి రమణ గారు వ్రాసిన 'ప్రేమ పూలు'
- కొమ్ముల వెంకట సూర్యనారాయణ గారు వ్రాసిన ' పశ్చాత్తాపం'
- గన్నవరపు నరసింహ మూర్తి గారు వ్రాసిన 'ప్రయాణం'
- పి. చంద్రశేఖర అజాద్ గారు వ్రాసిన 'స్వయంకృతం'
- వంజారి రోహిణి గారు వ్రాసిన 'గునుగు పూలు నవ్వాయి'
- వడ్లమాని మణి గారు వ్రాసిన 'పళ్ళమ్మి'
- దొండపాటి నాగజ్యోతి శేఖర్ గారు వ్రాసిన 'కొత్త నడక'
- తెలికిచెర్ల విజయలక్ష్మి గారు వ్రాసిన 'తోలు బొమ్మలాట'

### ప్రచురణకి ఎంచుకున్న మిగతా కవితలు

- రాంభక్త పద్మావతి గారు వ్రాసిన 'ప్రేమగీతం'
- శింగరాజు శ్రీనివాసరావు గారు వ్రాసిన 'అతనే మళ్ళీ గెలిచాడు'
- వెంకు సనాతని గారు వ్రాసిన 'ఆఖరి కోరిక'
- రాంభక్త పద్మావతి గారు వ్రాసిన 'ఈ పాఠశాల'
- ఉప్పల పద్మ గారు వ్రాసిన 'నాతిచరామి'
- చెందం రమేష్ గారు వ్రాసిన 'చెల్లని రూపాయి'
- పాండ్రంకి సుబ్రమణి గారు వ్రాసిన 'అనుకుంటాం గాని'
- కొమ్ముల వెంకట సూర్యనారాయణ గారు వ్రాసిన 'సమాజం మారుతుంది సమూలంగా'
- వంజారి రోహిణి గారు వ్రాసిన 'మమతల దారుల్లో'
- అనిశెట్టి సతీష్ కుమార్ గారు వ్రాసిన 'నాన్న నువ్వే నా హీరోవి'
- సుంకర గోపాల్ గారు వ్రాసిన 'కొంత వెలుగు కొన్ని చినుకులు'
- బైటారు మాధవి గారు వ్రాసిన 'వందనం! అభివందనం!!'
- బొప్పన గౌతం కుమార్ గారు వ్రాసిన 'భరత వాక్యం'
- కొమురవెల్లి అంజయ్య గారు వ్రాసిన 'ఆత్మీయత సిరులు'

# జాతి రత్నం

సింగరాజు శ్రీనివాస రావు

**(తెలుగు జ్యోతి కవితల  పోటీలో ప్రధమ బహుమతి గ్రహీత)**

పగులు బారిన నాలుగు గదుల గుండెను మోస్తూ
నేలమీద లేని చెమ్మను కంటి కొలుకులలో దాస్తూ
ఎండమావి  ఆశలను భుజాన వేసుకుని
రేపటి పొద్దుకోసం గొడ్డులా శ్రమిస్తున్నాడు

చిరిగిన కార్పెట్ నేలమీద ఆశల కుట్లు వేసుకుంటూ
నమ్మకద్రోహం చేసే పిండాన్ని నమ్మకంతో పాతుతూ
సిరలలో మిగిలిన రక్తాన్ని చేలో మందులా చల్లుతూ
ఎండమావి ఏరువాకకై ఎదురుచూస్తున్న బీడుగుండె యతనిది

వడ్డీల జలగలు రక్తాన్ని వాయిదాల పద్ధతిలో పీల్చుకుపోతే
సగం వాలిన కంకిని దళారుల దౌర్జన్యం తుంచుకుపోతే
వారసత్వపు నేల పలక మీద మార్వాడీ పేరు ముద్రపడితే
పరువు ఉచ్చున పోయిన ప్రాణం చెట్టుకొమ్మకు చుట్టమయింది

ఒకనాటి బృందావనం ఇప్పుడొక స్మశానం
కాయలు కాయలేని చెట్లు తలకాయలను మోస్తున్నాయి
రాలిన పుస్తెలు బ్యాంకు ఋణాలకు జమ అవుతున్నాయి
వలసబోయిన పక్షులతో గుడిసెలు బావురుమంటున్నాయి
పట్టుచీర కట్టిన పల్లె కళతప్పి తెల్లచీర కట్టింది

నేడు పల్లె అంటే శిల్పకళామందిరంలో చెక్కబడిన దృశ్యం
రైతంటే మానవజాతి మిగిల్చిన అవశేషం
ఇదేనా భావితరాలకు మనమిచ్చే సందేశం
ఇదేనా అన్నదాతకు సమాజం కల్పించిన గుర్తింపు

కాలుష్యం కబళించక ముందే కర్తవ్యం వెన్నుతట్టాలి
ఎండిన బీడుల మీద నదులు కాలువలై ప్రవహించాలి
పచ్చని తరువుల మీద పక్షుల గుంపులు వాలాలి
"ఊగే పైరుల మధ్యన అంచు పంచె కట్టిన రైతన్న"
భారతదేశపు జాతిరత్నంలా మిలమిల మెరవాలి

**సభ్యులందరికీ దీపావళి శుభాకాంక్షలు.**

మహారాజ పోషకులు శ్రీమతి కొల్లూరి గిరిజ , శ్రీ కొల్లూరి రామ్  గార్లు



# ఆచార్య

కాకు శివ కుమార్

(తెలుగు జ్యోతి కథల పోటీలో ప్రథమ బహుమతి గ్రహీత)

“ఏరా.... ఈ సమయంలో ఇక్కడ కూర్చున్నావు?” రేవంత్ పక్కన కూర్చుంటూ అడిగాడు అఖిల్. ఇద్దరికీ పదిహేనేళ్ళ వయస్సు వుంటుంది. ఎందుకో రేవంత్ చాలా ఉదాసీనంగా వున్నాడు. వాడి ఎదురుగా వున్న సముద్రం వీడిలో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తోంది. తన కాళ్ళ దాకా వచ్చి పోతూ దోబూచులాడుతోంది. రేవంత్ కూడా అలల వైపే చూస్తున్నాడు. ఒక్కో అల ఒక్కో పాఠం చెప్తున్నట్టుంది. ఒకటి బాగా ఎత్తుగా ఎగిరి వెంటనే క్రింద పడుతుంది. ఎక్కువ దూరం ముందుకు రావాడం లేదు. మరొకటి క్రిందనే ఎక్కువ దూరం ముందుకు వస్తోంది. ఇంకోటి సుడులు తిరుగుతూ వస్తోంది. కొందరు ఆ అలలతో కేరింతలు కొడుతూ ఆడుతున్నారు. మరికొందరు అలలు చూసి బయపడి ఒడ్డుకి పరిగెడుతున్నారు.

రేవంత్ పక్కనే కూర్చున్న అఖిల్ కూడా గంబీరంగా వున్న సముద్రం వైపే ప్రశాంతంగా చూస్తూ కూర్చున్నాడు. ఇద్దరి మధ్య కాసేపు నిశ్శబ్ధం. కాసేపటికి మౌనం విడిచి “పరీక్షల ఫలితాలు చూసి ఇంట్లో వాళ్ళు బాగా తిట్టారు” అని రేవంత్ చిన్నగా అన్నాడు. “నువ్వు పాస్ అయ్యావు కదా....” అని తన వైపే చూసాడు అఖిల్. వాడి ప్రశ్నకి సమాధానం చెప్పకుండా “నీకు ఏ సబ్జెక్టు లో ఎక్కువ మార్కులు వచ్చాయి?” అని తిరిగి ప్రశ్న వేసాడు రేవంత్.

“నాకు గణితంలో తొంబై మార్కులు వచ్చాయి” బుజాలు ఎగరేస్తూ అన్నాడు అఖిల్. “నాకు తెలుగులో తొంబై మార్కులు వచ్చాయి” తలదించుకుంటూ అన్నాడు రేవంత్. “తొంబై మార్కులు వచ్చి కూడా అలా తల దించుకుంటావు ఏంటి రా?" అని అయోమయంగా చూసాడు. రేవంత్ ఇంకా తల దించుకొనే వున్నాడు.

"గణితంలో లో తొంబై మార్కులు పది మందికి వచ్చాయి. కానీ తెలుగులో తొంబై నీకు ఒక్కడికే వచ్చాయి. మా అందరికన్నా నువ్వు చాలా గొప్ప రా రేవంతు” బుజం పై చెయ్యి వేస్తూ మెచ్చుకున్నాడు అఖిల్. “తెలుగులో మంచి మార్కులు వస్తే ఎందుకు పనికి రావంటూ మా ఇంట్లో వాళ్ళు బాగా తిట్టారు రా” అని బాధ పడుతూ చెప్పాడు.

వీళ్ళకి కొంచెం దూరంలో ముప్పై యేళ్ళ ప్రసాదు కూర్చొని వున్నాడు. ఈ పిల్లల మాటలు విని చిన్నగా నవ్వుకున్నాడు. వాళ్ళ వైపే ఆసక్తిగా చూస్తున్నాడు. “ఒక పని చేద్దాం... నువ్వు నాకు తెలుగు నేర్పించు. నేను నీకు లెక్కలు నేర్పిస్తాను” అని తన ఉపాయం చెప్పాడు అఖిల్. "అయితే నాకు ఆ జీడ్లు కొనిపెట్టు" అని నవ్వుతూ అన్నాడు రేవంతు. అక్కడ నుంచి లేచి వెళ్ళి జీడ్లు కొన్నారు. సరదాగా మాట్లాడుకుంట, జీడ్లు పంచుకొని తింటూ, ఈ ఇద్దరు బాల్య స్నేహితులు రోడ్ వైపు వెళ్ళి పోయారు. వీళ్ళ నుంచి సముద్రం వైపు మారింది ప్రసాదు మనస్సు.

అది విశాలమైన విశాఖపట్నం బీచ్. అక్కడ చాలా కోలాహలంగా వుంది. చిరు వ్యాపారుల హడావుడి. "సారు ... యేడి యేడి పల్లీ" అని ఒకడు అరుస్తున్నాడు. "పదికి నాలుగు సమోసా. యేడి యేడి సమోసా" అని మరొకడు ఒక జంట చుట్టూ తిరుగుతున్నాడు. వాడిని తప్పించుకోడానికి సమోసా తీసుకోక తప్పలేదు ఆ జంటకి. అది చూసి ప్రసాదు చిన్నగా నవ్వుకున్నాడు. అలలతో ఒడ్డున చిన్నపిల్లల అల్లరి. ఇసుకలో కూర్చొని ప్రేమికుల చిలిపి కబుర్లు. చేతిలో చెట్టి వేసుకొని ఒడ్డున తిరుగుతున్న భార్యాభర్తల అనుబంధం.

గడిచిన జీవితాన్ని నెమరేసుకుంటూ వృద్ధ దంపతుల ముచ్చట్లు. సరదాగా గడపడానికి బీచ్ కి వచ్చిన స్నేహితుల పరాచకాలు. ఇలా ఆ ప్రాంతం అంతా చాలా సందడిగా వుంది. దూరంగా వెళ్ళిపోయిన ఆ రేవంత్, అఖిల్ వైపే చూస్తూ ముప్పై నిండిన పెళ్లికాని ప్రసాద్ సముద్రం ఒడ్డున ప్రశాంతంగా కూర్చొని వున్నాడు. వాళ్ళు కనుమరుగవ్వగానే తనకి కొంచెం దూరంలో ఎగిసిపడుతున్న కెరటాల వైపే

తదేకంగా చూస్తూ కూర్చున్నాడు. మౌనంగానే కొంచెం సమయం గడిచింది.

తన చేతికి వున్న వాచ్ చూసుకున్నాడు. సాయంత్రం అయిదు అయ్యింది. సరిగ్గా అప్పుడే పెళ్ళిళ్ళ బ్రోకర్ మూర్తి దగ్గర నుంచి ఫోన్ కాల్ వచ్చింది. "బాబు ప్రసాదు.... మీ వాట్సాప్ కి పెళ్ళి వాళ్ళ లొకేషన్ పంపించాను. అమ్మాయి పేరు శ్రావణి. వాళ్ళ నాన్నగారు పేరు శర్మ. తెలుగు టీచర్ గా ఈ మధ్యనే పదవీ విరమణ చేసారు. మీ గురించి కూడా వివరాలు వాళ్ళకి పంపించాను. రేపు పదకొండు ఘంటలకి ముహూర్తం బాగుంది. వాళ్ళ ఇంటికి పెళ్లి చూపులకి వెళ్ళండి" అని చెప్పి మూర్తి ఫోన్ కట్ చేసాడు. ఫోన్లో లొకేషన్ ఓపెన్ చేసి అలానే చూస్తూ కూర్చున్నాడు. ఇంతకు ముందు ఆ ఇద్దరు పిల్లలు తెలుగు బాష గురించి మాట్లాడుకోవడం గుర్తుకు వచ్చింది. వెంటనే తన బాల్యం తాలూకు ఆలోచనలు మూకుమ్మడిగా కమ్మేసాయి.

గతం గిర్రున తిరిగింది...

అప్పుడు తనకి కూడా ఈ పిల్లల వయస్సే వుంటుంది. పుస్తకాల సంచి సంకలో వేసుకొని పరిగెడుతూ వున్నాడు. బడికి సమయం మించిపోతోంది. తను ఇంకా బడి చేరుకోడానికి పావు కిలో మీటర్ దూరంలో వున్నాడు. అప్పుడే రెండో ఘంట మ్రోగింది. ఇంకో రెండు నిమిషాల్లో మూడో ఘంట కొడితే మొదటి పీరియడ్ మొదలవుతుంది. ఆ విషయం గుర్తుకు వచ్చి ప్రసాదు కూడా తను పరిగెత్తే వేగం పెంచాడు. బడి దగ్గరకి వచ్చేసాడు. కానీ సమయం మించిపోతోంది. అందరూ వెళ్ళే ముందు గేట్ నుంచి వెళ్ళాలి అంటే ఆలస్యం అవుతుంది. అందుకే మధ్య దారి లో సగం విరిగిన బడి గోడ దూకేసాడు. అడ్డదారిలో తన తరగతి గది వైపుగా పరిగెట్టాడు. ఇంత సాహసం ఎందుకంటే? ఈ రోజు మొదటి పీరియడ్ తనకి ఇష్టమైన తెలుగు.

ఇంత ప్రయత్నం చేసినా అప్పటికే... తన తరగతి కి మొదటి పీరియడ్ తెలుగు టీచర్ శర్మ వచ్చేసారు. తరగతిలో పిల్లలు అందరూ లేచి నిలబడ్డారు. "నమస్తే ఆచార్యదేవ...." అని ఒకేసారి వందనంగా అందంగా పలికారు. కూర్చోండి అని బెత్తంతో చూపించాడు. "ఏదీ నిన్నటి పద్యం అందరూ ఒకసారి గట్టిగా చెప్పండి" అంటూ శర్మ కూడా మెల్లగా తన కూర్చీ లో కూర్చున్నాడు.

పిల్లలు అందరూ గట్టిగా ఒకేసారి పద్యం చెప్తున్నారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు చెప్తున్నారు. కాకి గోలలా వుంది. శర్మ చాలా చిరాకు పడుతున్నాడు. అప్పుడే ఒగిరిస్తూ ప్రసాదు తరగతి దగ్గరకి వచ్చేసాడు. ముచ్చెమటలతో ముఖ ద్వారం దగ్గర నిలబడి పద్యం చెప్పడం మొదలు పెట్టాడు. శర్మకి బాగా తెలుసు. ప్రసాదు గొంతులో మాత్రం ఆ పద్యం తీయగా పలుకుతోంది. ఇలా తెలుగు పద్యం కమ్మగా వినిపించడంతో హాయిగా కూర్చున్నాడు శర్మ.

తన్మయత్వంలో కాసేపటికి కానీ....ప్రసాదు పద్యం పలికే శబ్దం ద్వారం దగ్గర నుంచి వస్తూ వుంది అని తెలుసుకోలేక పోయాడు. తన వైపే కోపంగా చూసాడు. "ఏరా ప్రసాదు? మళ్ళీ ఆలస్యం... ఎందుకు?" అని కోపంగా అడిగాడు. పద్యం ఆపేసి ప్రసాదు మౌనంగా నిలబడ్డాడు. "నీ గొంతులో తెలుగు తీయగా పలుకుతోంది అని ఆలస్యంగా వస్తున్నా పోనీలే అని ప్రతీ రోజూ వదిలేస్తున్నా. నువ్వేమో అదే అదనుగా ప్రత రోజు ఆలస్యంగా వస్తున్నావు" అని మరింత కోపంగా అన్నాడు. వాడు మళ్ళీ ఏం పలక లేదు.

కోపంతో ఊగిపోతూ “ఇలా దగ్గరకిరా....” అని గద్దించాడు. మెల్లగా ముందుకు వచ్చాడు. శర్మ బెత్తం అందుకున్నాడు. "చేయి చాపు...." అని కళ్లెర్ర చేస్తూ అన్నాడు. "ఆచార్య.... చేతి మీద కొట్టకండి" అని వేడుకున్నాడు. ఆ మాటతో శర్మ చెయ్యిలో సత్తువ పోయింది. నీరస పడిపోయాడు. “నువ్వు ఇలా ఆచార్య.... అని చక్కగా తెలుగు లో పిలిస్తే నిన్ను ఎలా రా కొట్టడం?” అని అటు ఇటు చూసాడు. ఇవేమీ పట్టించుకోని ప్రసాద్ కళ్ళు మూసుకున్నాడు. మెల్లగా చేతులు ముందుకు చాచాడు. వాడి చేతుల మీద అప్పటికే ఎర్రని వాతలు

వున్నాయి. తను ఇంకా కొట్టనే లేదు. వాడి చేతి పై ఆ ఎర్రని వాతలు చూసి శర్మ కళ్ళు కూడా ఎర్రగా మారి చెమ్మగిల్లాయి.

"ఏంటి రా ఆ వాతలు?" అని చేతుల వైపే చూస్తూ అడిగాడు. వాడేం పలకలేదు. "నీ నోరు తెలుగు పద్యాలు తప్ప ఏం పలకవా...." అని కోపంగా అన్నాడు. ఇప్పుడు నువ్వు నోరు విప్పలేదు అంటే నీకు తెలుగు నేర్పించడం మానేస్తాను అని బెదిరించాడు. తెలుగు మీద మాటొచ్చాక వీడికి మాటలొచ్చాయి.

"మా అయ్య బడి వద్దు కూలీకి పొమ్మంటున్నాడు. నేను బడికి పోతాను అంటే ఇలా వాతలు పెట్టాడు. నాకు చదువుకోవాలని వుంది. నాకు తెలుగు అంటే చాలా ఇష్టం. నేను తెలుగు బాగా చదువుకుంటాను అని మా అయ్యతో చెప్పాను" అని అమాయకంగా అన్నాడు.

వాడి మాటలు విని శర్మకి నవ్వొచ్చింది. ఎందుకంటే? బడికి వెళ్ళి తెలుగు బాగా చదువుకుంటాను అని చెప్పిన మొదటి విద్యార్థి ప్రసాదు. అందరూ ఇంగ్లీష్ చదువుల కోసం తాహతు మించి నిచ్చెనలు వేస్తూ వున్నారు. వీడు తెలుగు కోసం తండ్రి దగ్గరే దెబ్బలు తింటున్నాడు. ఆ అమాయకపు మాటలు విని శర్మ కూడా మనస్ఫూర్తిగా నవ్వుకున్నాడు. "నువ్వు రోజూ బడికి రావాలి. బాగా చదువుకోవాలి. అన్నీ సబ్జెక్టులు చదవాలి. ఒక్క తెలుగు మాత్రమే చదువుకొని ఏం చేస్తావు? నాలాగా బడి పంతులు అవుతావా?" అని చిన్నగా మందలిస్తూ నవ్వాడు. అది చూసి మిగతా పిల్లలు కూడా విరగబడి నవ్వారు.

ఆ నవ్వుల శబ్దం నుంచి అలల శబ్దం వినిపించింది. అప్పుడే వచ్చిన అలా ఒకటి తన పాదం తాకడంతో అలా గతం నుంచి బయటకి వచ్చాడు ప్రసాదు. తను కూడా చిన్నగా నవ్వుకున్నాడు. సముద్రం కి వీడుకోలు చెప్పి అక్కడ నుంచి వచ్చేసాడు.

మరుసటి రోజు పొద్దున....ప్రసాదు పెళ్లి చూపులకి సిద్ధం. అద్దం ముందు నిలుచోని తనని తాను చూసుకున్నాడు. చాలా చక్కగా రాజకుమారుడులా వున్నాడు. కాసేపటికి బయట నుంచి తన పిఏ వచ్చాడు. "సార్.... మీ కార్ రెడీ" అని చెప్పాడు. "పదండి వెళ్దాం" అని అన్నాడు. పిఏ ముందు వెళ్తున్నాడు. ప్రసాద్ పిఏ వెనుకే వెళ్ళాడు. ఇద్దరూ కార్ ఎక్కారు.

కార్  వెనుక సీట్లో హుందాగా కూర్చున్నాడు ప్రసాద్. "ప్రొడ్యూసర్ ఇంటికి వెళ్లమంటారా సర్...." అని పిఏ అడిగాడు. "కాదు కాదు.... మీ వాట్సప్ కి నేను వేరే లొకేషన్ పంపించాను. అక్కడకి పోనివ్వు" అని తనతో చెప్పాడు. "కానీ సర్.... పదకొండు ఘంటలకి ప్రొడ్యూసర్ గారితో మీటింగ్ వుంది కదా?" అని పిఏ అనుమానంగా అన్నాడు. "ఇప్పుడు నాకు పెళ్లి చూపులు వుంది. సాయంత్రం వస్తాను అని ప్రొడ్యూసర్ కి ఆల్రెడీ మెసేజ్ చేసాను. పర్లేదు.... నువ్వు నేను చెప్పిన లొకేషన్ కి పోనివ్వు" అని పిఏతో అన్నాడు ప్రసాదు. పెళ్ళి చూపుల మాట వినడంతో పిఏ షాక్ అయ్యాడు. పిఏ గా ప్రతీదీ తానే ప్లాన్ చేస్తాడు. పెళ్ళి చూపుల గురించి తనకి ఎందుకు చెప్పలేదు? ఇలా పిఏ ఆలోచనల వేగం కన్నా కార్ ఇంకా వేగంగా ముందుకు వెళ్తోంది. కిటికీ నుంచి బయటకి చూస్తున్నాడు ప్రసాదు.

వెనక్కి వెళ్తున్న చెట్ల వైపే చూస్తూ మళ్ళీ తను కూడా వెనక్కి బాల్యంలోకి తొంగి చూసాడు....

ఆ రోజు పరీక్ష పేపర్లు ఇచ్చారు. ప్రసాదు మార్క్స్ చూసుకుంటూ వున్నాడు. ఒక సబ్జెక్టు దగ్గర తన కళ్ళు మెరిసాయి. మిగతా అన్నిటిలో జస్ట్ పాస్ మార్కులు వచ్చాయి. తెలుగులో మాత్రం తొంభై వచ్చాయి. ఆ మార్కులు చూసుకొని ప్రసాద్ చాలా మురిసిపోతున్నాడు. "ఆరే బడుద్దాయి! తెలుగులో మాత్రమే మంచి మార్కులు వచ్చాయి. మిగతా వాటిలో చచ్చీ చెడి పాస్ మార్కులు వచ్చాయి. ఇలా తెలుగునే నమ్ముకుంటే ఎందుకు పనికిరాకుండా పోతావు రా" అని క్లాస్ టీచర్ ముకుందం. ముకుందం లెక్కలు చెప్తాడు. లెక్కల్లో ప్రసాదు జస్ట్ పాస్ అయ్యాడు అంతే.... ప్రసాదు వైపు కోపంగా చూస్తూ బాగా చీవాట్లు పెట్టాడు ముకుందం.

ఒక సిగ్నల్ దగ్గర డ్రైవరు సడన్ బ్రేక్ వెయ్యడంతో గతం నుంచి మళ్ళీ బయటకి వచ్చాడు.

"సర్! మీరు చెప్పిన లొకేషన్ కి దగ్గరగా వచ్చేసాం" అని పిఏ అనడంతో కిటికీ నుంచి బయటకి తొంగి చూసాడు. కార్ ఒక గల్లీలో లోపలికి వెళ్ళి ఒక ఇంటి ముందు ఆగింది. ప్రసాదు మెల్లగా కార్ దిగాడు. "నేను చెప్పిన బ్యాగ్ ఎక్కడ?" అని అన్నాడు. పిఏ ఒక నల్లటి బ్యాగ్ ప్రసాదు కి అందించాడు. ఆ బ్యాగ్ తీసుకొని "మీరు ఇక్కడే వెయిట్ చేయండి...." అని చెప్పి ప్రసాదు మెల్లగా ఆ ఇంటి లోపలికి వెళ్ళాడు.

అది ఒక పాత ఇల్లు. వరండాలో అరవై అయిదేళ్ళ శర్మ వాలు కుర్చీలో దిగాలుగా పడుకొని వున్నాడు. ఎదురుగా పెళ్లి వయస్సు దాటిన తన ఒక్కగానొక్క కూతురు శ్రావణి... మౌనంగా కన్నీళ్లతో మాట్లాడుతూ నిలబడి వుంది. "అసలు నాకు పెళ్లి వద్దు నాన్న... ఎప్పటికీ మీ దగ్గరే వుండి పోతాను" అని బాగా ఏడుస్తూ అంది.

"ఆడపిల్ల అన్నాక పెళ్లి చేసుకోవాలి. పుట్టినింటిని వదిలి మెట్టినింటికి పోవాలి" అని మెల్లగా నచ్చ చెప్తూ అన్నాడు. "వచ్చిన ప్రతీ ఒక్కరూ ఎంత కట్నం? అని మొదట అడుగుతున్నారు" అని బాధ పడుతూ అంది. "కట్నం గురించి అడిగితే.... నీకు ఎందుకు? ఈ ఇల్లు అమ్మి నీ పెళ్లి చేస్తాను. తెలుగు టీచర్ ని కూతురు పెళ్లి చేయలేను అని వాళ్లందరి అనుమానం. నేను చేసి చూపిస్తాను" అని కూతురికి ధైర్యం చెప్పాడు.

"ఈ ఇల్లు అమ్మి నాకు పెళ్లి చేసి పంపించేస్తారు. మరి మీరు ఎక్కడ వుంటారు?" అని కోపంగా చూస్తూ నిలదీసింది. "రేపో మాపో పోయే ముసలి ప్రాణం నాది...." అని చిత్రమైన సమాధానం చెప్పాడు. "మీరు ఇంకోసారి అలా మాట్లాడారు అంటే.... నేను మీతో మాట్లాడ్డం మానేస్తాను" అని రెట్టించిన కోపంతో అంది.

ఆ గది లో వాతావరణం మరింత వేడెక్కక ముందే.... ప్రసాదు ద్వారం దగ్గర నిలబడి పద్యం అందుకున్నాడు. అది చిన్నప్పుడు బడిలో చెప్పిన పద్యం. ఆ వైపు చూసి శర్మ, శ్రావణి నిశ్చేష్టులైపోయారు. పద్యం అంత మాధుర్యంగా వినగానే శర్మ కళ్ళలో కన్నీళ్ళు ఆగలేదు.

ఆ కన్నీళ్ళ వెనుక ఇన్నాళ్లు దాగిన గతం మళ్ళీ బయటకి వచ్చింది...

పన్నెండేళ్ళ శ్రావణి బడికి వెళ్తూ వుంది. తన వెనుకనే నడుస్తూ వున్నాడు ప్రసాదు. "ఓయ్ శ్రావణి.... నన్ను పెళ్ళి చేసుకుంటావా?" అని అడిగాడు. తనకి వాడి అమాయకత్వం అర్థం కాలేదు. అర్థం చేసుకొనే వయస్సు లేదు. పెళ్ళి అనే ఆ మాట విని ఏడవడం మొదలు పెట్టింది. అలా ఏడుస్తూ తను ఇంటికి పరిగెట్టుకుంటూ వెళ్లిపోయింది.

జరిగింది మొత్తం వాళ్ళ నాన్న శర్మకి చెప్పింది. శర్మ కి ప్రసాదు పై చాలా కోపంగా వచ్చింది. మరుసటి రోజు బడిలో.... ప్రసాదుని తన గదికి పిలిపించాడు. "ఏరా! నా కూతుర్ని పెళ్ళి చేసుకొనే ధైర్యం వచ్చిందా?" అని కోపంగా అన్నాడు. చేతి లో పొడవాటి బెత్తం వుంది. అయినా కూడా బయపడ్డం లేదు. "ఆచార్య.... మీ అమ్మాయి శ్రావణి ని పెళ్లి చేసుకుంటే మీకు అల్లుడ్ని అవుతాను. మీ ఇంట్లోనే వుండొచ్చు. అల్లుళ్లు ఏం అడిగితే అది మామలు అది ఇస్తారు అని మా గుడిసె పక్కనే వుండే నరసమ్మ అత్త చెప్పింది. అప్పుడు మీరు కూడా నేను అడిగింది ఇస్తారు కదా.... అందుకే అలా చేసాను. శ్రావణి కి ఇష్టమైతే పెళ్లి చేసుకుందాం అని...." అని బయం లేకుండా తన చిన్ని మనసులో మాట చెప్పాడు.

శర్మకి ఏం అర్థం కాలేదు. తల పట్టుకొని కూర్చున్నాడు. "నువ్వు నాకు అల్లుడు అయితే.... నువ్వు అడిగింది నేను ఇస్తానా? అసలు నీకు ఏం కావాలి ఏంటి?" అని కోపంగా తన వైపే చూసాడు. "పెద్దగా ఏం లేదు ఆచార్య.... మీకన్నా కూడా.... నేను గొప్ప తెలుగు పండితుడ్ని కావాలి అంతే!" అని అమాయకంగా చెప్పి తన చేతులు ముందుకు చాపాడు. అది చూసి చేతిలో బెత్తం క్రింద పెట్టేసాడు శర్మ.

వాడి మాటలు మాట విని శర్మకి వచ్చిన కోపం పోయింది. చిన్నగా నవ్వుకున్నాడు. కాసేపు ఏదో ఆలోచించాడు. ఒక్కసారిగా ఆపకుండా ఒక పెద్ద పద్యం చెప్పాడు. ప్రసాదు

గురువు శర్మ వైపే చూస్తున్నాడు. పద్యం పూర్తి అయ్యింది. శర్మ, ప్రసాదు వైపే చూస్తూ "ఆరే ప్రసాదు.... ఈ పద్యం తప్పు పోకుండా నువ్వు చెప్పు చూద్దాం. నువ్వు అలా చేస్తే.... అప్పుడు సంతోషంగా నా కూతుర్ని నీకు ఇచ్చి పెళ్ళి చేస్తాను" అని అన్నాడు. ఆ పద్యం రాసిన పుస్తకం వాడి చేతిలో పెట్టాడు. అది తీసుకొని "అలాగే ఆచార్య...." అంటూ ఆనందంగా అక్కడి నుంచి పరిగెడుతూ వెళ్లిపోయాడు.

మరుసటి రోజు ప్రసాదు బడికి రాలేదు. తెలుగు బాష మీద ప్రసాదు కి వున్న ఆసక్తిని చూస్తే శర్మకి వాడంటే చాలా ముచ్చట. ప్రసాదు కోసం తరగతిలో అందరి పిల్లల వైపు చూసాడు. వాళ్ళలో ప్రసాదు లేడు. "ఏరా ప్రసాదు రాలేదా?" అని శర్మ మిగతా పిల్లల వైపు చూస్తూ అడిగాడు. "వాడు ఇంక బడికి రాడు. ఊరు వదిలి వెళ్లిపోతున్నాడు. వాళ్ళ అయ్యకి పట్నంలో కూలీ కుదిరింది అంట" అని ఒక గడుగ్గాయి టకటక అని చెప్పాడు. ప్రసాదు ఇక బడికి రాడు అనే మాట శర్మని బాధించింది. కమ్మగా రోజూ పద్యం వినిపించే ప్రసాదు గొంతు ఇక వినిపించదు. తెలుగు బాష గురించే ప్రతీ రోజూ పొగిడే ప్రసాదు ఊరు వదిలి పోతున్నాడు. ఈ నిజం తట్టుకోలేక పోయాడు. "అయ్యో...." అంటూ శర్మ హడావుడిగా లేచి వెళ్లిపోయాడు.

ప్రసాదు ఇంటి వైపు వడివడి గా నడుస్తున్నాడు. ఎందుకో తెలీదు.... శర్మ కళ్ళ నుంచి రెండు కన్నీటి బొట్లు జారాయి. ప్రసాదు మీద ఏదో తెలియని అభిమానం. అది తెలుగు మీద తనకి కూడా వున్న అభిమానం వల్ల కలిగిన అభిమానం కాబోలు. దారి మధ్యలో ప్రసాదు కుటుంబం వస్తున్న ఎడ్ల బండి ఎదురయ్యింది. శర్మ ని చూసి ప్రసాదు బండి దిగి పరిగెట్టుకుంటూ వచ్చాడు. శర్మ ప్రసాదు ని ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు.

"ఏరా నేను ఇచ్చిన పద్యం చెప్పకుండానే పోతున్నావా?" అని కోపంగా చూసాడు. "పద్యం బాగా కంటత చేసాను ఆచార్య. కానీ నోరు సరిగా తిరగడం లేదు. మధ్య మధ్యలో మరచిపోతున్నా కూడా...." అని అమాయకంగా చెప్పాడు. తెలుగు మీద వాడికి వున్న శ్రద్ధ చూసి మెచ్చుకోలుగా బుజం తట్టాడు. "అయినా ఆచార్య.... నేను ఊరు వదిలి వెళ్లిపోతున్నా కదా.... ఇక మీ అమ్మాయిని పెళ్ళి చేసుకోవడం కుదరదు" అని బాధగా అన్నాడు. ఆ మాటలు విని వాడి అమాయకత్వంకి మనసారా నవ్వుకున్నాడు. తన దగ్గర సంచీలో నుంచి ఒక నాలుగు పుస్తకాలు తీసి వాడి చేతిలో పెట్టాడు. ఆ పుస్తకాలు చూసి వాడి కళ్ళు మెరిసాయి. శర్మ కాళ్ళ మీద పడిపోయాడు. పెద్ద మనస్సుతో ఆశీర్వదించి మరో సారి గుండెలకి హత్తుకున్నాడు.

"ఈ పస్తకాలు తెలుగులో గొప్ప పుస్తకాలు. ఇవి చదివి అర్థం చేసుకో. తల్లిని గౌరవించే వాడు. తల్లిలాంటి తెలుగు బాషని గౌరవించే వాడు తప్పకుండా గొప్పవాడు అవుతాడు" అని గురోపదేశం చేసాడు. "గొప్పవాడిని అయ్యాక మళ్ళీ కలుస్తాను ఆచార్య...." అంటూ చెమర్చిన కళ్ళతో ప్రసాదు మరోసారి శర్మ కాళ్ళకి నమస్కారం చేసి ఎడ్లబండి ఎక్కేసాడు. శర్మ బండి వెళ్తున్న వైపే చూస్తూ కాసేపు నిలుచున్నాడు. తన చెమర్చిన కళ్ళలో ప్రసాదు కనుమరుగైపోయాడు. ఎందుకో గుండెల్లో బరువుగా అనిపించింది. ఆ బరువు మోస్తూ బడి వైపు నడుచుకుంటూ వెళ్లిపోయాడు. బండిలో ఆ తెలుగు పుస్తకాలను గుండెలకి హత్తుకొని కూర్చున్నాడు ప్రసాదు.

అలా కన్నీళ్ళ ని దాటి మళ్ళీ గతం నుంచి బయటకి వచ్చాడు.

తన గుమ్మం దగ్గర ప్రసాదు వున్నాడు. శర్మ కి ఆశ్చర్యం వేసింది. "ప్రసాదు.... నువ్వేనా? చాలా గొప్పవాడివి అయ్యావని విన్నాను. అలాంటి నీకు ఈ పేదవాడి ఇంట్లో ఏం పని.... నువ్వు ఇక్కడ ఏంటి?" అని ఆప్యాయత నిండిన కళ్ళతో మెల్లగా దగ్గరగా వచ్చాడు. ప్రసాదు కూడా ముందుకు వచ్చి శర్మ కాళ్ళ మీద పడిపోయాడు.

"ఆచార్య.... మీరు చిన్నప్పుడు నేర్పించిన తెలుగే నన్ను గొప్పవాడిని చేసింది. మీరు ఇచ్చిన గొప్ప పుస్తకాల్లోని జ్ఞానమే నన్ను పెద్ద సినిమా రచయితని చేసింది" అని ఆనందంగా చెప్పాడు. వాడి మాటలు వింటూ శర్మ చాలా ఆనంద పడిపోయాడు. "తెలుగు నేర్చుకొని ఏం సాధిస్తావు రా? అని అందరూ హేళనగా అడిగితే.... అదే తెలుగుతో సాధించి

చూపించాడు" అని ప్రసాదుని గర్వంగా గుండెలకి హత్తుకున్నాడు.

ప్రసాదు తన దగ్గర వున్న నల్ల బ్యాగ్ నుంచి తెల్లగా మెరిసే నోట్ల కట్టలు తీసి గురువు ముందు వచ్చాడు. "ఇది మీ శిష్యుడు మీకు గౌరవంగా ఇస్తున్న చిరు కానుక" అని నమస్కారం చేసాడు. "శిష్యుడు గొప్ప వాడవ్వడమే గొప్ప కానుక. ఈ వేరే కానుక ఏం వద్దు...." అని శర్మ చిరు నవ్వుతో తిరస్కరించాడు. శ్రావణి తండ్రి వైపే గర్వంగా చూసింది.

ద్వారం వైపు పదే పదే చూస్తున్నాడు శర్మ. "ఎవరి కోసమైనా ఎదురు చూస్తున్నారా ఆచార్య?" అని అనుమానంగా అడిగాడు. "అమ్మాయిని చూసుకోడానికి అబ్బాయి వస్తాడు" అని గుమ్మం వైపు వెళ్తున్న శర్మ చెయ్యి పట్టుకొని అపాడు. "మీరు ఎదురు చూస్తున్న పెళ్ళికొడుకుని కూడా నేనే ఆచార్య...." అని నవ్వుతూ అన్నాడు.

శర్మ ఆశ్చర్యంగా చూసాడు. శ్రావణి వైపు ప్రేమగా చూసాడు. "మీరు చిన్నప్పుడు ఇచ్చిన పద్యం కూడా కంఠతా అయిపోయింది" అని పద్యం అందుకున్నాడు. చాలా మధురంగా పద్యం చెప్తున్నాడు. శర్మ తన కూతురు వైపు చూసాడు. శ్రావణి సిగ్గుతో ముగ్గు వేసింది. ఇద్దరూ కూడా ఒకరిని ఒకరు ఇష్ట పడ్డంతో శర్మ ఆశీర్వదించేసాడు.

"తెలుగు గెలిచింది. గెలిపించింది" అని శర్మకి గర్వంగా వుంది. అప్పుడే తన క్రింద వాటాలో వుండే రేవంత్ వచ్చాడు. రేవంత్ ని ఇక్కడ చూసి ప్రసాదు కి ఆశ్చర్యం వేసింది. బీచ్ లో వీడి మాటలు గుర్తుకు వచ్చాయి. "ఆచార్య! నాకు తెలుగులో మాత్రమే తొంభై మార్కులు వచ్చాయి. తెలుగు ఒక్కటే వస్తే జీవితంలో ఎలా పైకి వస్తావు అని మా అమ్మానాన్న అంటున్నారు అని" ఏడుస్తూ వున్నాడు. ఆ మాటలు విని ప్రసాదు వైపు చూసి గట్టిగా మనసారా నవ్వాడు శర్మ.

శర్మ ని, శ్రావణి ని తీసుకొని కార్ దగ్గరకి వచ్చాడు ప్రసాదు. పిఏ ఎదురుగా వచ్చి వాళ్ళ బ్యాగ్ అందుకున్నాడు. "ఈయన మా గురువు శర్మ గారు. శ్రావణి వాళ్ళ అమ్మాయి. తనతో నా పెళ్ళి" అని ప్రసాదు పిఏ తో చెప్పాడు. పిఏ రెండు చేతులు దగ్గర చేర్చి శర్మకి నమస్కారం చేసాడు. కానీ శర్మ పక్కన శ్రావణి లేదు. అసలు ఎవరూ లేరు. పిఏ జుట్టు పీక్కుంటూ దిక్కులు చూసాడు. శర్మ కార్ ఎక్కి "అమ్మా శ్రావణి.... జాగ్రత్తగా ఎక్కు" అని అన్నాడు. శ్రావణి ఎక్కాక డోర్ వేసాడు ప్రసాదు.

ప్రసాద్ ముందు సీట్లో కూర్చున్నాడు. "శ్రావణి తో నా పెళ్ళి రేపే. గుడిలో ఏర్పాట్లు చేయించు. ఇక శర్మ గారు కూడా మాతోనే వుంటారు" అని పిఏ తో అన్నాడు. వెనుక సీట్లో శర్మ ఒక్కరే వున్నారు. పక్కన సీట్ ఖాళీ వుంది. బుర్ర వేడెక్కిపోయింది. "సరే సారు.... నేను ఏర్పాట్లు చేయిస్తాను" అని అన్నాడు.

"బుర్ర వేడెక్కిపోయింది. పక్కనే ఒక చాయ్ తాగి వస్తాను" అని కార్ రోడ్ పక్కనే అపాడు. ప్రసాదు సరే అన్నాడు. "ఆచార్య.... మీరేం తీసుకుంటారు?" అని అడిగాడు. "నాకు అల్లం చాయ్. శ్రావణి కి వేడి వేడి పాలు" అని నవ్వుతూ చెప్పాడు. ప్రసాదు, పిఏ ఇద్దరూ కార్ దిగారు.

ప్రసాదు కి పిఏ బాధ అర్థమయ్యింది. "శర్మ గారు జీవితాంతం సంపాదించిన దానితో ఒక్కగానొక్క గారాల కూతురు శ్రావణి పెళ్ళి వైభవంగా చేసాడు. వున్నది ఊడ్చి కట్నంగా ఇచ్చాడు. పెళ్ళి అయిన మరుసటి రోజే తెలిసింది పెళ్ళి కొడుక్కి ఇది పదో పెళ్ళి అని....అదే రోజు శ్రావణి ఆత్మహత్య చేసుకుంది. కూతురు చావు చూసి శర్మ గారు కోమాలోకి వెళ్ళారు. ఈ మధ్యనే కోలుకున్నారు. కానీ , తను శ్రావణి ఇంకా బ్రతికే వుంది అనే భ్రమలో వున్నారు. ఈ విషయం ఈ మధ్యనే నేను పేపర్ లో చదివాను. నా జీవితం ఇచ్చిన గురువుకు ఏదో ఒకటి చెయ్యాలి అనిపించింది. తన మిగిలిన జీవితమైన సరే సంతోషంగా గడపాలి. అందుకోసం మనం చెయ్యగలిగినంత చేద్దాం" అని పిఏ బుజం తడుతూ నిజం చెప్పాడు. పిఏ కార్ లో వున్న శర్మ వైపే చూసాడు. కార్ లోపల శర్మ తన పక్కనే వున్న ఖాళీ సీట్ తో మాట్లాడుతున్నాడు. గురువు బరువు బుజం పైకెత్తుకున్న ప్రసాదు అల్లంత ఎత్తులో కనిపించాడు పిఏకి...

# ఆకు పచ్చ తోట

నాగ జ్యోతి శేఖర్
(తెలుగు జ్యోతి కవితల పోటీలో ద్వితీయ బహుమతి గ్రహీత)

పూసిన వివిధ జీవితాలను పుడమి ఎత్తుకున్నట్టు....
రకరకాల కూరగాయలని గంపనెత్తుకొని
ఉదయాన్నే బతుకును పాట చేసి మా వీధుల వెంట నడిచెళ్లేది
కూరలమ్మి!

రాత్రి కోతకు పడలిన కలల ఆకుకూరలపై
ఆశల నీళ్లు చల్లి కట్టగా కట్టుకొచ్చేది!
పొద్దుతో పాటు పుట్టిన ఆకలిని తీర్చేందుకు
తాజా కూరగాయలని సిద్ధం చేసి వంటింటిని ప్రేమగా పిలిచేది!

చమ్చపుమ్చల కష్టాలను ఏరిపారేసి
నాణ్యమైన నవ్వుల్ని తూచి ఇచ్చేది!

గంపతో పాటు గంపెడుకుటుంబ పోషణని తలకెత్తుకొని
మా కాలనీ దాటేప్పటికి కొన్ని బాధల్ని అమ్మకుని తేలికయ్యేది!

అడక్కుండానే కొత్తిమీర కొసరేసే ఆమె ఆత్మీయత కూరల్ని మరింత
ఘుమఘుమలాడించేది!

మా వీధి ఇల్లాళ్ల గాథలన్నీ తనకు తెలుసు!
ఎప్పటి కూరలు అప్పుడే అమ్మినట్టు ఎక్కడి కథలు అక్కడే
నమ్మకంగా ఉండేవి!

తన బతుకే బరువనుకుంటే
అరువెట్టే అమ్మల భారాన్ని కూడా మోస్తూ
గుండె గంపలోంచి గుప్పెడు జాలిని గుమ్మాల్లో విడిచెళ్లేది!
ఆత్మాభిమానాన్ని కొంగున బిగించి నిటారు చెట్టయి ఠీవిగా
సాగిపోయేది!

అమ్మకోసం కొంగున కట్టుకొచ్చే సంపెంగలు
ఆమె వచ్చిందనే కబురు మా నట్టింట్లోకి మోసుకొచ్చేవి!
గంప చుట్టూ తూనీగల్లా వాలి చిలిపి తగాదాలు పడే మా నోళ్ల
చింతకాయ పులుపుతో చప్పన మూతపడేవి!

ఆమె తెచ్చే గోరింట మా అరచేతుల్లో పండుగను పండించేది!
బుట్ట అడుగునుండి తీసే చిలగడ దుంపలు
తీయని చెలిమిని పంచేవి!
శ్రద్ధగా తెచ్చే పత్యం కూరలు పెద్దల ఆయుష్షుని పెంచేవి!

ఆమేదో అమ్మడానికి వచ్చినట్టు ఉండేది కాదు..
ఉదయాన్నే హృదయాలను కొనడానికి వచ్చినట్టు ఉండేది!
ఆకుపచ్చని తోట వీధుల్లో తిరుగాడుతున్నట్టు ఉండేది!

ఆమె, సూరీడు ఒక్కసారే మా వీధిలోకి వచ్చేవారు!
కాదు కాదు సూరీడ్నే ఆమె గంపనెత్తుకు వచ్చినట్టు ఉండేది!

ఓ రోజు సూరీడొక్కడే వచ్చాడు!
ఆమె కోసం అమ్మల చూపులన్నీ పొద్దంతా గుమ్మాలకు వేలాడాయి!
కూరగాయల సంచులు తప్పక బజారుకెళ్ళాయి!

సందేశకు వాడిన కబురొకటి వీధిలో వాలింది!
కూరలమ్మి ఇంటికి తరలెళ్లిన కాలనీకి
ఆమె గుర్తుగా ఖాళీ గంపొక్కటే కనబడింది!
ఇంటి ముందు తోటలోని కూరలన్నీ ముఖాలు వేలాడేసి
దుఃఖిస్తున్నవి!

హఠాత్తుగా హత్తుకున్న మృత్యువును జయించి ఆమె
తన 'అవయవాల్ని' కూరగాయల్లా పంచిందట!
ఆమె మానవత్వాన్ని తూయగల త్రాసేదీ కనబడలేదు ఆ క్షణం!

ఆమె మనిషితనంకూరల్ని కొ(క)న్న ప్రతిచేయీ ఆమె
బాధ్యతలగంపను ఎత్తుకుంది!

వీధి చివర కూరగాయల కొట్టు ఆమె స్మృతి చిహ్నంగా వెలిసింది!

ఇప్పుడు రోజూ ఆమెను
పలుకరించేందుకు వీధే తరలెళ్లుతుంది!
ఆ ఆకుపచ్చని తోటకు మరణమే లేదు!

# శక్తి

కందూరి సన్యాసి రావు
**(తెలుగు జ్యోతి కథల పోటీలో తృతీయ బహుమతి గ్రహీత)**

తనని తాను అద్దంలో చూసుకున్నాడు ఉపేంద్ర. టక్ సరిచేసుకున్నాడు. ఆత్మ విశ్వాసం ముఖంలో తొణికిసలాడుతోంది అతనికి. సమయం కలిసివచ్చిన జాతకం నడుస్తున్నట్టనిపించింది. చివరి మెట్టు దాకా వెళ్ళగలిగిన ధైర్యం, ఉన్న ఒక్క మెట్టూ ఎక్కేయగలనన్న నమ్మకం కుదిర్చింది.

ఆరునెలల కాలాన్ని వినియోగించి అతడు చదివిన చదువు, పొందిన అనుభవం వల్ల కావచ్చు. సంతోషంతో కూడిన పట్టుదలతో నుదుట మడత పడింది. ఓటమి ఒప్పుకోవడం అతనిలాంటి వాళ్ళలో లేనిది! ఎలాగోలా సాధించే ప్రయత్నాలు చెయ్యడం ఉపేంద్రకి నచ్చదు.

చదివి చదివి పొందిన జ్ఞానాన్నంతా మెదడులో నిక్షిప్తం చేసి మరీ తయారయ్యాడు. పాతిక దగ్గర పడుతున్నా ఇంకా ఏ ఉద్యోగం దొరకకపోయినా చిన్న చిన్న కొలువుల్లో చేయకపోవడం ఇలాంటి ధైర్యంతోనే!

షూ లేసులు కట్టుకుంటూ హాల్ లో ఎదుటి గోడకున్న గడియారం వైపు చూసాడు ఉపేంద్ర. తొమ్మిదిన్నర చూపించింది.

ఇంకో పావుగంటకు వచ్చే బస్సులో అదృష్టపరీక్షకి హాజరవ్వాలి. అదృష్టపరీక్ష అంటే ఇంటర్వ్యూ!. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి క్యాడర్ ఉన్న ఉద్యోగం దొరకబుచ్చుకోడానికి సన్నద్ధం. ఆమధ్యెపుడో పడిన ప్రకటన చూసి అప్లై చేసాడు, రెండు రాత పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఇంటర్వ్యూ వరకు వచ్చాడు. అటువంటి ఉద్యోగం పొందడం ఉపేంద్ర కల!. అందుకే బయలుదేరాడు.

నెల రోజులు రాత్రి పగలు కూర్చుని ప్రిపేరయితే రావల్సిన రోజు వచ్చింది. మరో గంటలో ఇంటర్వ్యూ!.

ప్రిపేరవక ఏం చేస్తాడు? స్వప్నం సాకారమయ్యే ఘడియ దగ్గరలోనే ఉందంటే ఎవరికైనా బరువా?! "పుణ్యమంతా నాన్నది! సగానికి సగం ఆయన ప్రోత్సాహం, నిబద్ధత నాకు స్ఫూర్తినిచ్చాయి. నెలనెలా జీతం తప్ప ఎటువంటి ప్రక్క ఆదాయం అందుకోని నిక్కచ్చైన ఉద్యోగి! నాలుగు వేళ్ళు ఏపూటకాపూట నోట్లోకి వెళ్తున్నాయంటె అది నాన్నగారి ఆర్థిక ప్రణాళిక, క్రమశిక్షణ. అంతేకాదు, ఎవ్వరినీ పీడించకుండా నొప్పించకుండా తన ధర్మం తాను నిర్వర్తించే అతని చిత్తశుద్ధి, అంకితభావం ఫలితం కొడుకుగా నాపై గాక ఇంకెవరిపై ప్రభావం చూపిస్తుంది? "అనుకున్నాడు.

ఏది తలుచుకున్నా మనసు ఆశలపల్లకిలోనే ఊరేగుతోంది ఉపేంద్రకి. "రేపు ఉద్యోగం చేతికి చిక్కనీ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుందాం"అనుకుంటూ ఉండగా బస్సు రానే వచ్చింది.

కొంత దూరం బస్సులోప్రయాణం చేసి వచ్చాడా, అయినా అప్పుడే పెట్టిలోంచి తీసిన ఇస్త్రీ బట్టలా నలగకుండా, మొహం వాడిపోకుండా దిగాడు ఉపేంద్ర.

లోపలికి అనుమతిని కోరుతూ అక్కడున్న అధికారులందరికి అభివాదం చేసాడు. పెదవి మీద చిరునవ్వు వారందరికీ ముచ్చట గొలిపింది. టెన్షన్ లేదేంటి? అని అనుమానించకుండా ఉండలేకపోయారు. మనం అడిగే ప్రశ్నలు ముందే తెలుసుకుని వాటికి జవాబులు చదువుకుని దర్జాగా ఛాంబర్లోకొచ్చిన లూప్ లైన్ బాపతులా అంత ఆత్మవిశ్వాసం తో ఉన్న ఉపేంద్రని చూస్తే అధికారులకు ఆశ్చర్యమేసింది!.

ప్రశ్నించడం మొదలెట్టారు. కార్యసాధకుడిలా కనిపిస్తున్న ఉపేంద్రని కిందమీద పెట్టి భయపడేలా ప్రశ్నలు గుప్పించారు. తను చెక్కుచెదరలేదు! "చాలా సేపు కూర్చోపెట్టి శ్రమ ఇచ్చినట్టున్నాం, మంచినీళ్ళు తాగండి"అంటూ బాటిల్ చూపించాడొక అధికారి.

చిరునవ్వుతో "నో థాంక్స్ " అన్నాడు ఉపేంద్ర. "అన్నట్టు అడగడం మరిచిపోయాం మీ కుటుంబ సభ్యులు, వారి వివరాలు చెప్పండి " అడిగాడు మరో అధికారి. ఉపేంద్ర కుటుంబం గురించి విషయాన్నంతా పద్ధతిగా వివరించాడు. మధ్య మధ్యలో ఆటంకపరుస్తూ అడిగిన ప్రశ్నలకు కొన్నిటికి విశ్లేషణాత్మకంగా, కొన్నిటికి క్లుప్తంగా, మరికొన్నిటికి ఒక్క మాటలో జవాబిచ్చి ముగించాడు.

అదే రోజు మధ్యాహ్నం రెండూ రెండున్నర సమయానికి ఉపేంద్ర ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. బస్సు రద్దీగా ఉన్నా, ఉపేంద్రకి అలసట అనిపించలేదు. ఏ ఒక్క ప్రశ్నకు జవాబు చెప్పలేక వదిలిపేయకపోవడం వలన కావచ్చు ఆ హుషారు!తన అదృష్టం కొద్దీ అన్నీ తెలిసినవే అడిగారనుకోవడం మరింత సరదా అనిపించింది!.

ఇల్లు చేరగానే తండ్రి కోసం కలయజూసాడు ఉపేంద్ర. ఎక్కడా కనిపించకపోవడంతో ఇంకా ఆఫీసు నుంచి రాలేదన్న మాట అనుకుని నిరుత్సాహపడ్డాడు." నా ఆదుర్దా నాదిగానీ, సిన్సియర్ ఉద్యోగి ముందుగా ఇంటికొస్తారా? "అనుకుంటూ బట్టలు మార్చుకుని బయటకొచ్చాడు. బిడ్డ రాకకోసం ఎదురు చూస్తున్న తల్లి ప్రేమగా తినిపించి, తాగించి, ఆప్యాయంగా తల నిమురుతూ "ఏమటి సంగతి? "అని అడిగింది."చాలా బాగా అయ్యింది ఇంటర్వ్యూ "అన్నాడు ఉపేంద్ర. ఆ తల్లి మనసు ఉప్పొంగిపోయింది. "అడిగిన ప్రశ్నలకు అన్నిటికీ సమాధానం చెప్పేసావు కదూ"?

"ఆఁ, తడుముకోకుండా చెప్పాను. ఇప్పుడు అవన్నీ నీకు చెప్పినా అర్థం కావు. నాన్న వచ్చేక చెప్తాను నువ్వు కూడా విను".

"నా బంగారుకొండ"అంటూ ఆ తల్లి మెటికలు విరిచింది.

భానుమూర్తి డ్యూటీ నుంచి వస్తూనే ఉపేంద్రని పలకరించాడు. కొడుకు మొహంలో ఆనందం చూసి "హమ్మయ్య "అనుకున్నాడు మనసులో. తండ్రిని చూసిన ఉపేంద్ర రెట్టించిన ఉత్సాహంతో ఇంటర్వ్యూ సంగతులు చెప్పడం మొదలు పెట్టాడు.

"ఛాంబర్లోకి పెళ్లగానే చాలా కాన్ఫిడెంట్ గా నిలబడ్డాను

అన్ని రంగాల్ని టచ్ చేసి ప్రశ్నలు అడిగారు. రాజ్యాంగం, రాజకీయాలు,క్రీడలు, సినిమా, మానసిక వికాసం, జనరల్ నాలెడ్జ్, ఇలా ఏదీ విడిచిపెట్టకుండా ఒకరి తర్వాత ఒకరు ప్రశ్నలు సంధించారు! అన్నిటికీ నేను టెన్షన్ పడకుండా ఆన్సర్ చేసాను"అని ఆగాడు. భానుమూర్తి ముఖంలో సంతోషం! ముచ్చటగా వింటున్న భ్రమరాంబ ఆనందం అంతా ఇంతా కాదు!

"ఆఖరికి పురాణాలు, హిందూ దేవాలయాల మీద కూడా ప్రశ్నలు వచ్చాయి." చెప్పడం కొనసాగిస్తూ అన్నాడు ఉపేంద్ర. "ఊఁ" అంటూ చూసాడు తండ్రి. "అష్టాదశ శక్తి పీఠాలలో కొన్నయినా చెప్పమన్నారు, నేను గబగబా ఓ ఏడెనిమిది పేర్లను చెప్పేసరికి చాలు అన్నట్లుగా చేయి చూపారు. "అనేసరికి భ్రమరాంబ ముఖంలో వెలుగు, భక్తి భావం కలగలిసిపోయాయి. ఉపేంద్ర అందుకున్నాడు, "ఇది ఒక్కటీ మాత్రం అమ్మ వల్లనే! అమ్మ రోజూ వల్లిస్తుందిగా, లంకాయాం శాంకరీ దేవి కామాక్షీ కంచికాపురే...... అది గుర్తుకు వచ్చింది. ఈవిడ పూజలు నోములు స్తోత్రములు ఇలా పనికివచ్చాయి! "అని గలగలా నవ్వాడు. భ్రమరాంబ కృతజ్ఞతా భావంతో శక్తి కి నమస్కరించింది. భానుమూర్తి మొహంలో మాత్రం జోష్ లేదు, జేవురించింది. భార్య మీద కొడుకు జోకేస్తే నవ్వకపోగా గుర్రుగా చూసాడు! "ఒక సాధారణ స్త్రీ, పెద్దగా చదవుకోని ఇంగ్లీషు బొత్తిగా రాని ఒక మామూలు ఇల్లాలు ఇంత మంచి ఉద్యోగం కోసం జరిగిన ఇంటర్వ్యూలో జవాబు చెప్పడానికి ఉపయోగపడటం నాన్నకి ఇబ్బందిగా అనిపించినట్టుంది"!అనుకున్నాడు అయినాఎవరి ఫీలింగ్స్ ని చూసి పట్టించుకునే స్థితిలో లేడు ఉపేంద్ర. చెప్పుకుంటూ పోతున్నాడు "చివరిగా కుటుంబ విషయాలు అడిగారు. మా తండ్రిగారి పేరు భానుమూర్తి. చిన్న ప్రభుత్వోద్యోగిగా చేరి, రెండు పదోన్నతులు పొంది ఒక కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా చేస్తున్నారు. తెలిసి గానీ తెలియక గానీ ఏనాడూ తప్పు చేసి ఎరుగరు. ఒక్క పైసా కూడా లంచం తీసుకోవడం తెలీదు. ఎటువంటి పైరవీలకు

లొంగని మనిషి. చాలా నిజాయితీగా విధి నిర్వహించే వ్యక్తి. సమయపాలన, నమవీక్షణ వంటి లక్షణాలు పుణికి పుచ్చుకున్న మహనీయుడు అని మీ గురించి చెప్పాను." ఆమాటలకు భానుమూర్తి గర్వపడలేదు. భ్రమరాంబ మాత్రం భర్త గురించి కొడుకు పలికిన పలుకులకు తల ఎగరేసింది." తండ్రిని గూర్చి చెప్పారు సరే, తల్లిగారు? అన్నాడొక ఇంటర్వ్యూ మెంబర్. దానికి నేను, అమ్మ భ్రమరాంబ, ఏం చెయ్యడం లేదు. సాధారణ గృహిణి. పెద్దగా చదువుకోలేదు కూడా అని చెప్పాక, ఇంక మీరు వెళ్లవచ్చు అని పంపించేసారు, వచ్చేసాను. " చెప్పాడు ఉపేంద్ర. అంతా విన్న భానుమూర్తి ముఖంలో కుమారుడు విజయం సాధించబోతున్నాడన్న సంతోషం లేదు. ముభావంగా నిశ్శబ్దంగా కూర్చున్నాడు.! తండ్రి ఫీలింగ్స్ గమనించని ఉపేంద్ర, ఏదో గుర్తుకు వచ్చినట్టు, "ఆ.. నాన్నగారు ఇంకా..." అంటూ చెప్పబోతూంటె, భానుమూర్తి చెయ్యి చూపిస్తూ "ఇంక ఆపు! ఇంటర్వ్యూ అయిపోయిందిగా, ఇంకా ఏం చెప్తావ్?"అన్నాడు గంభీరంగా. ఉపేంద్ర అయోమయంగా చూసాడు. తండ్రి నుంచి అటువంటి రియాక్షన్ ఊహించలేదు! అందుకే డిసప్పాయింట్ అయి, సైలెంట్ అయిపోయాడు. భర్త ముఖకవళికల్ని చూసిన భ్రమరాంబ కలవరపడింది గానీ ఏం మాటాడలేదు. కొంచెం సేపు మౌనం అనంతరం భానుమూర్తి అన్నాడు," నీకు ఉద్యోగం వస్తుందో రాదో నాకు తెలీదు గానీ నువ్వు అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పావనుకుని సంబరపడకు!"

ఆమాట విన్న ఉపేంద్ర తుళ్ళిపడ్డాడు! ఉక్రోషంతో గదిలోకి వెళ్లిపోయాడు. తండ్రి మీద గౌరవంతో, అతని ప్రజ్ఞ మీద నమ్మకంతో పుస్తకాలు వెదికాడు. గూగుల్ లో సెర్చ్ చేసాడు. నిశ్చయంతో బయటకొచ్చాడు. బలంగా చెప్పాడు, "నో, నాన్నగారూ! నేను ఏ ఒక్కటీ రాంగ్ ఆన్సర్ ఇవ్వలేదు, వాదనకైనా, చర్చకైనా నేను రెడీ! "

"పుస్తకాలలో గూగుల్ లో దొరకని జవాబు అది! , అతిముఖ్యమైన ప్రశ్నకు తప్పుగా ఇచ్చిన సమాధానం "అన్నాడు భానుమూర్తి. ఉపేంద్ర అర్థం కానట్టు చూసి ఏమై ఉంటుంది? అని ఆలోచిస్తూ ఉండగా, " నువ్వు తప్పు చెప్పిన జవాబుకి కరెక్ట్ ఆన్సర్ నేను చెప్పనా? " అని అడిగాడు తండ్రి. ఉపేంద్ర "ఊఁ" అన్నాడు. కొంచెం సమయం ఎక్కువ తీసుకుంటాను పరవాలేదా?" రెట్టించాడు భానుమూర్తి. అప్పటికే అయోమయంలో పడ్డ ఉపేంద్ర అదేదో తెలుసుకోవాలన్న ఉత్సుకతతో, "ఎంతసేపైనా వింటాను"అన్నాడు ధృఢంగా.

"నిజానికి ఆ ప్రశ్న నా దృష్టిలో అతి ముఖ్యమైనది, వాళ్ళు కూడా అలాగే తలచితే ఉద్యోగం ఇవ్వకపోవచ్చు కూడా! " అన్నాడు.

ఉపేంద్ర ఆందోళన పడుతూ బిక్కమొహం వేసుకుని భానుమూర్తిని చూసాడు. భ్రమరాంబ కల్పించుకుని, "ఊరుకోండి అవేం మాటలు? శుభమా అని పిల్లడు ఇంటర్వ్యూకి వెళ్ళొస్తే, అపశకునం పలకకండి. శుభం పలకరా మంకెన్నా అంటే, పెళ్లికూతురు ముండ ఎక్కడ చచ్చింది?అన్నాడట! "అంటూ భర్తను నిష్ఠూరమాడింది. " నేనేం నీ కొడుక్కి జాబ్ రాకూడదని కోరుకోటం లేదు. నా అభిప్రాయం చెప్పాలనుకుంటున్నా, వాడికి విషయం తెలియాలిగా! " అన్నాడు నిశ్చయంగా. "నీకొడుకేంటి? వాడు మీకొడుకు"!అంది భ్రమరాంబ. "అదే, అందుకే నీకొడుకని నొక్కి పలికాను! అంటూ చెప్పాడు భానుమూర్తి. జపం వదిలి లొట్టల్లో పడటం ఎందుకు? అనుకుంది. "మన కొడుకు "అంటూ ముగించింది. ఉపేంద్రకి ఏం అర్థం కాలేదు. ఒక సంక్లిష్టమైన స్థితి లో ఉంది అతని మనసు. తండ్రి కొత్తగా మాట్లాడుతున్నట్టు అనిపించింది." నాన్న గురించి చెప్పవలసిది ఇంకా ఏదో ఉండి ఉంటుంది, అది చెప్పలేదన్న కోపం కామోసు. నాకు తెలిసినదంతా చెప్పాను, ఇప్పుడు తెలీనిది తెలుసుకోవాలి! "అనుకుంటూ నేలచూపులు చూస్తూ నిలబడ్డాడు ఉపేంద్ర. "నేను నీ స్థానంలో ఇంటర్వ్యూకెళితే ఇలా జవాబిస్తాను" అంటూ కొడుకుని చూస్తూ చెప్పాడు భానుమూర్తి. ఉపేంద్ర తల ఎత్తి చూసాడు. అతగాడి ముఖంలో ఏ భావం లేదు. ఉరకలెత్తుతున్న ఉత్సాహం పై నీళ్లు చల్లి దేవుడు మాయ చేస్తే ఎలా చేష్టలుడిగి నిలబడతామో అలా

నిలబడ్డాడు. వాతావరణం చల్లబరచడానికి అన్నట్టు, "నేను ఇప్పుడు ఉపేంద్రని! మీ అమ్మ కి కొడుకునన్న మాట! "అని భానుమూర్తి అన్నప్పటికీ ఉపేంద్ర నవ్వలేదు! తనేం తప్పు జవాబిచ్చాడా? అన్నది తనకు తెలియాలి! అదే లక్ష్యం! భ్రమరాంబ మాత్రం సిగ్గు పడుతూ పైటని భుజం చుట్టూ తిప్పి కప్పుకుంది."

భానుమూర్తి ప్రారంభించాడు " నాకు ఊహ తెలిసిన దగ్గర నుంచి చూస్తున్నా, మా అమ్మకి నేనే సర్వస్వం!. ఆమెకు ఈ ప్రపంచంలో అపురూపమైన వస్తువు ఏదైనా ఉందంటే అది నేనే. నిద్ర లేచిన దగ్గర నుంచి నిద్ర పోయేవరకు నా దినవారీ కార్యకలాపాలలో ఆమెదే ప్రముఖ పాత్ర. నా ఎదుగుదల కోసం, మా తండ్రిగారి విధి నిర్వహణ బాధ్యతల కోసం అమ్మ ఎన్నో చిన్న చిన్న సరదాలను సైతం త్యాగం చేసిన విషయం నాకు తెలుసు. మా చిన్న కుటుంబం హాయిగా గడిచిపోడానికి, ఆవిడ రాజీ పడిన సందర్భాలు అనేకం. నేను బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్నపుడు నాన్న ఆనందించేవారు గానీ, నేను అల్లరి చేసినా, వస్తువులను పాడు చేసినా, దేనికోసమో పట్టుబట్టి మారాం చేసినా అవన్నీ అమ్మకు ముచ్చటగొలిపేవే! ఇలా చెప్పుకుంటూ పోతే మీరిచ్చిన సమయం అమ్మను గూర్చి చెప్పడానికి సరిపోదు! అందుకే ఒక్క మాటలో చెప్తున్నా, ఈరోజు నేను మీ ముందు నిలబడ్డానంటె దానికి కారణం మా అమ్మ."

చెప్పవలసిన నాలుగు మాటలు చెప్పేసి భానుమూర్తి చక్కా వెళ్ళిపోయాడు.

ఉపేంద్ర శరీరంలో కొత్త సత్తువ ఆవరించింది. అణువణువూ బలం పుంజుకున్నట్లనిపించింది!

JSW TV

SOMIREDDY
LAW GROUP

North America Telugu Society (NATS)
భాషే రమ్యం - సేవే గమ్యం

# ప్రేమగీతం

రాంభక్త పద్మావతి

మౌనాన్ని దిగులుగా నేస్తూ
నిశ్శబ్దంగా కన్నీటికడవలను మోస్తూ
ఇప్పుడు లోకం

చీకటివెలుగుల తేడా లేకుండా
ఆకాశం కురుస్తూనే ఉంటుంది
పుడమి బీటలు వారుతూనే ఉంటుంది

కొందరు ఏకాంతమంటారు
కొందరు ఒంటరితనమంటారు
రెండిటికీ నడుమ
ఎంతో పెద్ద అగాధం

తడిమాటల నీడలలో సేదదీరడానికై
అల్లాడుతూ కొందరు
కౌగిలించే గుండెగదిలో
ప్రశాంతంగా నిదురించడానికై  కొందరు

వర్చ్యువల్ తీగలకు
క్షణాలను వేళ్ళాడదీసి
సాలెగూళ్ళలో ఇరుక్కున్న
రెప్పపడని సమయాలు

పొంగి పొరలుతున్న చాట్ బాక్సులలో
నకిలీ ఓదార్పులు
ఇనుప పంజరాలలో చిక్కి
నలిగిపోతున్న నిట్టూర్పులు

ప్రేమ  వింతవింత దుస్తులు తొడుక్కుని
చూపులన్నిటినీ తనవైపు తిప్పుకుంటూ
ఆన్ లైన్ వీధుల్లో వెర్రిగా చక్కర్లు కొడుతూ

రంగురంగుల వెలుగుజిలుగులకు
ఆకర్షింపబడి
మాడిపోతున్న శలభాలు

ఏదో జరుగుతోందని
తెలుసుకునేలోగా
దగ్ధమవుతున్న శ్వాసలు

ఎంత  ఖాళీలేని పరుగుల నడుమైనా
కూలిపోతున్న బ్రతుకులను
ఆత్మీయుల సమక్షంలో నిలబెట్టుకునేదేగా
ప్రేమంటే
పట్టాలు తప్పుతున్న జీవితాలను
సరైన దారిలోకి మళ్ళించడమేగా ప్రేమంటే

మోడువారుతున్న
కొమ్మ కొమ్మకూ చిగురులద్దుతూ
ప్రపంచమంతటా పూలు పూయించాలంటే
జీవితానికి అసలుసిసలు అర్థం చెప్పే
ప్రేమగీతమొకటి
ఒకరి మనసుపై మరొకరు రాసుకోవలసిందే




# ఆమె మృత్యువును జయించింది

మరోరోజు సూర్య ప్రసాద్

**(తెలుగు జ్యోతి కథల పోటీలో ద్వితీయ బహుమతి గ్రహీత)**

"ఈమె ఎన్ని రోజులు బ్రతుకుతుందో చెప్పలేము. అందుకే ఈ కేసు నీకప్పగిస్తున్నాను నర్మదా! బి. పి., పల్స్ రేట్, షుగర్ లెవెల్స్, హార్ట్ బీట్, రిఫ్లెక్సెస్, జాగ్రత్తగా స్టడీ చేసి నాకు రిపోర్ట్ అందించే బాధ్యత నీకప్పగిస్తున్నాను, టేక్ కేర్ ఆఫ్ హర్!"

అప్పుడే ఐ. సి. యు. లో ఎడ్మిట్టైన పేషంట్ ను మా న్యూరాలజీ హెచ్. ఒ. డి. ప్రొఫెసర్ అసాధారణ్ నాకు అప్పగించారంటే ... ఆ కేసు ఎంత కాంప్లికేటెడో నాకర్థమైంది. యం. డి. తరువాత న్యూరాలజీలో డి. యం. చేస్తున్న నేను ఆ కేసు పూర్వాపరాలు క్షుణ్ణంగా స్టడీ చేసి జాగ్రత్తగా ట్రీట్ చేయమనే ఆయన ఉద్దేశ్యమై ఉంటుంది.

ఆ పేషంట్ దగ్గాఱకు వెళ్ళాను.

ఎక్కడో చిరపరిచితమైన ముఖంలానే అనిపించింది. ఆమెకి ఆక్సిజన్ అమర్చాను. వివిధ వైద్య నిర్ధారణ ఎలెక్ట్రానిక్ పరికరాలన్నింటినీ ఆమె శరీరంతో అనుసంధానం చేసి ఆ పేషంట్ వివరాలడిగాను. "డాక్టర్ ఆ పేషంట్ నా భార్య. ఈమె మా అమ్మ! వీడు మా అబ్బాయి!" తోడుగా వచ్చిన ఆమె భర్త తనను తాను పరిచయం చేసుకుని చిన్న బాబునెత్తుకున్న మధ్యవయస్కురాలిని పరిచయం చేసి వ్యాధి వివరాలడిగాడు.

"ఇంతకూ ఏమైందో చెబితే ... వ్యాధి వివరాలు చెప్పగలుగుతాను".

నేను పేషంట్ ను వారి కుటుంబ సభ్యులనూ మార్చి మార్చి చూశాను.

"వాళ్ళకు తెలియదు డాక్టర్! నేనే చెబుతాను" పేషంట్ మాస్క్ తీసి చెప్ప సాగింది.

"ఉదయాన్నే లేవగానే 'చిట్టీ కన్నా ' అని మా బాబుని ఆడిస్తూనే ఉన్నాను. ఇంతలో గొంతులో ఏదో అడ్డుపడ్డట్లైంది. 'మళ్ళీ చిట్టీ కన్నా ' అని పిలుద్దామనుకుంటే ... నోట్లో నుండి ఏవో పిచ్చి పిచ్చి శబ్దాలు వచ్చాయి. ఫరవాలేదులే అనుకొని మరో పది నిముషాలు ప్రయత్నం చేశాను. కానీ మామూలుగా మాట్లాడలేకపోయాను. అరగంట రెస్ట్ తీసుకున్నాను...."

క్షణం విరామమిచ్చి మళ్ళీ చెప్ప సాగింది.

"ఈ సారొ కొద్దిగా మాట్లాడగలిగాను. ... ఫరవాలేదని బ్రష్ చేయడం మొదలుపెట్టగానే నోటిలోని నురుగును బయటకు తీయలేక పోయాను. నోటి కండరాలేవీ పని చేయడం లేదని అర్థమైంది. అతి కష్టమ్మీద నోటిలోని నురుగును చేత్తో తీసి వేశా... చేతి కండరాలు కూడా పూర్తిగా నా అధీనంలో లేవని గమనించాను. కాళ్ళ కండరాలు కూడా నడవడానికి సహకరించలేదు. ఉన్న చోటనే కూలబడిపోయాను. హాస్పటల్ కి వస్తే న్యూరాలజీ ప్రొఫెసర్ చూసి ఐ. సి. యు. లో చేర్పించారు.

ఆమె మాటలు ముద్ద ముద్దగా వినిపించాయి. ముఖ కండరాల కదలికలో తేడా కనిపించింది.

న్యూరాలజీలో డి. యం. చేస్తున్న నాకు అర్థమైంది. ఆమె జబ్బు 'మయస్థీనియా గ్రావిస్ ' అది ఒక ఆటో ఇమ్యూన్ డిజార్డర్. అంటే స్వీయ వ్యాధి నిరోధక శక్తికి చెందిన అరుదైన వ్యాధి! శరీరాన్ని రక్షించవలసిన యాంటీ బాడీలు లేక ప్రతి రక్షకాలు అదే శరిరంలో వివిధ అవయవాలపై దాడి చేయడాన్నే "ఆటో ఇమ్యూనిటీ డిజార్డర్" అని పిలుస్తారు. ఈ ప్రతి రక్షకాలు ప్రధానంగా నాడీ కండర సంధుల మీద దాడి చేస్తాయి! ఫలితంగా 'నెర్వ్ ఇంపల్సులు ' ఆగిపోతాయి. రావలసిన నాడీ ప్రచోదనాలు లేక కండరాలు పని చేయడం మానేస్తాయి. ఆ వ్యాధికి తగిన ట్రీట్ మెంట్ లేదని నాకు తెలుసు.

"డాక్టర్ నేను ఎన్ని రోజులు బ్రతుకుతానో చెప్పలేరు గదా!" పేషంట్ మా ప్రొఫెసర్ మాటలు విని ఉంటుంది, అందుకే విరక్తిగా వేదాంత ధోరణిలో అంది.

"లేదమ్మా బాగు పడతావు. కొంచెం లేటుగానైనా మామూలు మనిషివి అవుతావు"! అని సర్ది చెప్పినా సూటిగా ఆమె కళ్ళల్లోకి చూడలేక పోయాను.

"నిజమా డాక్టర్"! ఆమె భర్త అత్తగారు ఒక్క సారిగా సంతోషాన్ని వ్యక్త చేశారు.

ఇంతకూ... ఈమెను, మిమ్మల్ని ఎక్కువ సార్లు ఎక్కడో చూచినట్లనిపిస్తోంది!" ఆమె వివరాలు రాబట్టూకోవాలనిపించింది.

మేము ఉదయం టీవీ ఛానెల్లో పని చేస్తుంటాం డాక్టర్! ఆమె ఆంకర్ గా అందటికీ చిరపరిచితురాలే! పేరు ఉదయ సంధ్య! నేను సీరియల్స్ డైరెక్టర్ ను! నేను కూడా అప్పుడప్పుడూ తెర పైకి వస్తుంటాను. ఆమె తోనే ఉదయం ఛానెల్ ఉదయిస్తుంది!" అని భర్త వివరించాడు.

"మీరు కారిడార్లో కూర్చోండి! అవసరమైతే పిలుస్తాను. ఈలోపు టెస్ట్ లన్నీ చేస్తాము!" ఆమె జీవ సంబంధ రిఫ్లెక్స్ లు

పరిశీలించనారంభించాను.

'ఉదయసంధ్యంటే ఎవరో జ్ఞాపకమొచ్చింది.

"నమస్తే ...వెల్కం ....ఆదాబ్ ...వణక్కం ఈ ఉదయ సంధ్య ఈ నవనవోన్మేష నవరసభరిత నవభావాల హరివిల్లు 'ఉదయం ' ఆత్మీయ ప్రేక్షకులకు స్వాగతం పలుకుతోంది!"

ఆమె గొంతులో ఏ మత్తుందో ...ఏ గమ్మత్తుందో ... ఎక్కడో పనిలో నిమగ్నమైన వారు సైతం టీవీ స్క్రీన్ ముందుకి పరుగెత్తుకు వచ్చేస్తారు. ఎక్కడి నుండి వచ్చిందో, ఏ భాషా ప్రాంతం నుండి వచ్చిందో తెలియదు కానీ ... ఆమె గొంతులో తెలుగు భాష మధురాతి మధురంగా ధ్వనిస్తుంది! హాయిగా వినిపిస్తుంది. అందుకే ఆమె మాతలు వినడానికే ఎక్కువ మంది ఆ ఉదయం ఛానెల్ చూస్తారనేది నిర్వివాదం.

పెద్దగా అందగత్తె కాకపోయినా చక్కని ఆహ్లాదకరమైన ఫొటోజెనిక్ ముఖ వర్చస్సు. అందుకు తగిన సంస్కార వంతమైన, సంప్రదాయబద్ధమైన ఆహార్యంతో అలంకరణతో ఎంత్స ఆత్మీయంగా కనిపిస్తుంది కనుకనే వయసు తేడా లేకుండా ముసలీ ముతకా, చిన్నా పెద్దా, యువతీ యువకులు, విశేషించి మహిళామణులంతా ఆమె డిజైన్ చేసిన ప్రోగ్రాం లు చూస్తుంటారని ప్రేక్షకుల రేటింగ్ ను బట్టి తెలుస్తుంది. ఆమె ప్రోగ్రాంలతో ఛానెల్ పాప్యులారిటీ పెంచింది.

ఆమె చెప్పని ఉదయం సంధ్యాప్రభాతముండదు. చాలా మందిని ఆమె మేలు కొలుపుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఆమెతో ప్రారంభమయ్యే ప్రోగ్రాం లందుకే ఉదయం ఆరు గంటలకే మార్చబడ్డాయి.

అటువంటి ఆమె చేతనా రహిత స్థితిలో ఐ. సి. యి. బెడ్ మీద సుప్తావస్థ, జాగ్రదావస్థ మధ్య కనిపిస్తోంది.

"డాక్టర్ కనురెప్పలు తెరుచుకోవడం లేదు! మాట్లాడదామంతే పెదవులు సహకరించడం లేదు ముఖ కండరాలు ఏ మాత్రం సహకరించడం లేదు!" ఆమె ముద్దగా కంప్లైంట్ చేయడంతో ఇహంలోకి వచ్చేశాను.

"ఆ వ్యాధి తూరు అంతేనమ్మ! శరీరం లోని నియంత్రిత, అనియంత్రిత కడరాలన్నీ మెదడు ఆదాఏశాలు అందుకోవు. ఆసందేశాలు పునరుద్ధరించడానికే మేము ట్రీట్ మెంట్ ప్రారంభిస్తున్నాము" అని చికిత్సా విధానాన్ని ఆమెకు వివరించనారంభించాను.

"మెదడు నుండి విడుదలయ్యే ఆజ్ఞలను లెక నాడీ ప్రచోదనాలను అనెక నాడీ తంతువులు కండరాలకి చేర వేస్తాయి. ఆ తంతువుల నుండి 'ఎసిటైల్ కోలిన్ ' అనబదే 'న్యూరో ట్రాన్స్ మిటర్ 'విడుదల అవుతుంది. ఇది ఎసిటైల్ కోలిన్ ఎస్టరేజ్ అనే ఎంజైం చర్యతో విఛ్ఛిన్నం కావదంతో నాడి ప్రచోదనం కండరాల్లోకి ప్రవేశిస్తుంది. ఫలితంగా కండరాలు సంకోచ సడలికలు చేస్తాయి. ఇది సాధారణం గా జటిగే ప్రక్రియ! కానీ మీలాంటి పేషంట్ లలో ఈ ఎంజైం విడుదల కాకపోవడమే ఈ వ్యాధి ప్రత్యేకత!" ముగించాను.

"దీనికి కారణమేమిటి డాక్టర్?" ఆమె ఆదుర్దాగా అడిగింది.

"ఇది ఒక విధమైన జన్యు సంబంధమైన అనువంశిక అనారోగ్యం! ఒకప్పుడు దీనికి చికిత్స లేదు కానీ ... ఆధునిక వైద్య విధానం నేడు చికిత్సకు రూపకల్పన చేసింది. ఇప్పుడు ఆ విధానం ద్వారానే చికిత్స ప్రారంభిస్తాం! త్వరలో మీరు తప్పకుండా కోలుకుంటారు" ఆమెకు ధైర్యం చెప్పాను.

వారం రోజుల తరువాత ఆమెను డిస్చార్జ్ చేశాము.

సంధ్యకి అర్థమైంది .... కనురెప్పలు పూర్తిగా ఎత్తలేని, కండరాలు కదిలించలేని ఒక అసాధారణ స్థితిని ఎదుర్కొంటున్నా న్నానని అవగాహన ఏర్పడింది. ఆ బుద్ధిదప్రాయమైన జీవితకాలంలోనే తనపై ఆధార పడిన సాహసోపేతమైన కార్యక్రమాలన్నీ చేయాలని నిశ్చయించుకున్నట్లుంది. అందుకే డిస్చార్జ్ అవుతూ ఆవిడ పాడుకున్న పాట ఇంకా నా చెవులలో మారు మ్రోగుతూనే ఉంది.

"కలకానిది విలువైనది ... బ్రతుకూ కన్నీటి ధారలలోనే బలి చేయకు!"

సరిగ్గా వారం రోజుల తరువాత ఆమె డిజైన్ చేసి ప్రెజెంట్ చేసిన 'బ్లాక్ మ్యూజిక్ ప్రోగ్రాం' ఆంధ్ర దేశాన్ని ఉఱ్ఱూతలూగించింది. కేవలం పుట్టుగుడ్డి వారు మాత్రమే పాల్గొన్న ఆ 'సంగీత కార్యక్రమం' ఎందఱి చేతో కంట తడి పెట్టించింది. కరతాళ ధ్వనులు పుట్టించింది. ఒక జ్ఞానాన్ని కోల్పోయిన వారు మరో జ్ఞానంలో అత్యద్భుత ప్రతిభను కనబరుస్తారని నిరూపించింది.

కనురెప్పలు పూర్తిగా ఎత్తలేని 'హాఫ్ బ్లైండ్' ఏంకర్ గా, గుడ్డివారి చేత శృతి లయ బద్ధంగా పాటలు పాడించి వారి జీవితాలను వెలుగులోకి రప్పించిన వైనం సంధ్యకు నీరాజనాలందించింది. జడ్జీలను ఆహ్వానించడం దగ్గఱ నుండి అంధ గానగంధర్వుల పరిచయం చేసి ఆర్కెస్ట్రాను నిర్వహించడానికి అత్యంత శ్రమ పడి తన ఆరోగ్యాని సైతం లెక్క చేయని ఆత్మ విశ్వాసం సంపాదించగలిగింది. ఆ ప్రోగ్రాం సి. డి. లు మార్కెట్లో అమ్ముడు పోయి ఛానెల్ వాళ్ళకు లాభాలు తెచ్చింది! ఆ సమయంలోనే 'బ్రైల్ ' లిపిని పరిచయం చేసింది. ఆ లిపినసుసరించి వారు పాడే పాటల సాహిత్యాన్ని ప్రేక్షకులకి చూపించింది. ఎందఱో అంధ గాయకులకి మార్గ దర్శకురాలిగా జేజేలందుకొంది.

ఒక మామూలు మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన నేను కేవలం స్వశక్తి పైనే ఆధార పడి మెరిట్ ఆధారంగా మెడికల్ కాలేజీలో సీటు సాధించి మెడికోనయ్యాను. హౌస్ సర్జన్ చేస్తున్న సమయంలో పీ. జీ. చదువుతున్న నా సీనియర్ ప్రపోజల్ అంగీకరించి ఓ ఇంటిదాననయ్యాను. అతని సహాయ సహకారాలతో అతడు అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేస్తున్న 'డీమ్డ్ యూనివర్సిటీ' లో న్యూరాలజీలో జాయినయ్యాను. యూరాలజీలో యం. సి. హెచ్. చేసి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విధానంలో అత్యంత నైపుణ్యం సంపాదించిన అతడి నీడలో నా చదువు నిరాటంకంగా సాగిపోతూనే ఉంది. మా ఒక్కగానొక్క నాలుగేళ్ళ బాబును చూసుకోడానికి మావాళ్ళు అతని వాళ్ళు పోటీ పడుతూనే ఉంటారు.

ఆ సమయంలోనే మా ప్రొఫెస్సర్ అసాధారణ్ ను ఆ వ్యాధి తదుపరి పరిణామాల గుఱించి అడిగాను.

"డాక్టర్! మయస్థీనియా గ్రావిస్ లో ఎన్ని స్టేజీలుంటాయి?"

"మొదటి స్టేజి నువ్వు చూడనే చూశావు. కనురేప్పలు ఎత్తలేకపోవడం, ముఖ కండరాలు కదిలించలేకపోవడం, స్వరపేటికలోని స్వరతంత్రులు మాట్లాడడానికి ఇబ్బంది పెట్టడం! ఆమె ఆస్టేజీ అధిగమిచాలంటే ....."

"ఏంచేయాలి డాక్టర్?" ఉత్సుకతో అడిగాను.

"స్పీచ్ థెరపీ, యోగాతో, వాయిస్ కల్చర్తో ట్రీట్ మెంట్ ప్రారంభిస్తే రెందవ దశ మొదలైనట్లే! ఆ దశను అధిగమిస్తే మూడవ దశ మొదల్వుతుంది,,," ప్రొఫెసర్ గారు వివరించేంతలో మరింత విశ్లేషనను అభ్యర్థించాను.

క్షణం విరామమిచ్చి ఆయన ప్రారంభించారు.

"డాక్టర్ నర్మదా! రెండవ దశలో ఆటోయాంటీబాడీలు 'ఇమ్యూన్ సిస్టం ' అనబడే వ్యాధి నిరోధక వ్యవస్థపై దాడి చేస్తాయి. ఫలితంగా వాటిని నిర్వహించే 'టి లింఫోసైట్లు, బి లింఫోసైట్లు ' చైతన్య రహితమౌతాయి. వ్యాధులను కలిగించే వైరస్, బాక్టీరియాల నుండి రక్షణ కరువౌతుంది! క్రమగా జాండీస్, కేన్సర్లు విజృంభించే అవకాశముంది. మూడవ దశలో కాళ్ళు చచ్చు బడిపోయి కేవలం వీల్ చైర్ కే పరిమితం కావచ్చు. లంగ్ ఆపరేషన్ పాడవ వచ్చు. అంతే కాదు ... డయాఫ్రంకు చెందిన కండరాలు, ఆహారం జీర్ణం చేసే జీర్ణ వ్యవస్థా కండరాలు సైతం సంకోచ సడలికలు చెందటానికి మొరాయిస్తాయి. ఫలితంగా ఆమె జీవచ్ఛవంలా మారిపోయే అవకాశముంది. "మెర్సీ కిల్లింగ్ ఒక్కటే అందుకు పరిష్కారం!" ఆయన ముగించి సందేహంగా నావైపు చుశారు.

"ఐతే .... ఆమె ఎంతకాలం బ్రతుకుతుంది డాక్టర్!" అతి విలువైన ప్రశ్న వేశాననిపించింది.

"ఆమె సంకల్పం మీద ఆమె జీవితం ఆధారపడి ఉంటుంది. బ్రతకాలనే కోరిక తీవ్రంగా ఉన్నట్లనిపిస్తుంది. నిరాశను పారద్రోలే పాటలు పాడుకోవటంతో, చైతన్యవంతమైన ప్రోగ్రాంలకు అంకితమవ్వడంతో ఆమె అనుకున్నంత కాలం బ్రతుకుతుంది. మృత్యువును దగ్గఱకు రాకుండ ఉంచగలుగుతుంది" అని ముగించారు.

సరిగ్గా మరునాడే రెండవ సారి హాస్పిటల్ కి వచ్చేసింది. ఆమెకు స్పీచ్ థెరపీ, వాయిస్ కల్చర్తో కొద్దిగా విడి విడిగా పొడి పొడిగా మాట్లాడే శక్తి ఇవ్వగలిగాము. వెళ్ళిపోతూ ఆమె పాడిన పాత నన్ను ఆలోచింప జేసింది.

"కష్టాలకోర్చుకున్ననే సుఖాలు దక్కునోయ్ ఈ లోకమందు సోమరులై ఉండకూడదు

పవిత్రమైన ఆశయాలు మరువకూడదు ..." పాడుతూనే ఆమె స్టూడియోకి తిరిగి వెళ్ళిపోయింది.

మరో ప్రోగ్రాం చేస్తూనే పదిహేను రోజులకు మళ్ళీ హాస్పటల్ కి వచ్చింది.

"డాక్టర్ నా కాళ్ళు నడవడానికి సహకరించడం లేదు. ఎక్కువ సేపు నిలబడలేక పోతున్నాను, ఐదు నిమిషాలకో సారి కూర్చోవాల్సొస్తోంది!" సంధ్య తన ఆరోగ్య పరిస్థితి వివరించింది.

"అమ్మా! ఇది వ్యాధి రెండవ దశ! ఐదు నిముషాలు కూడా నిలబడలేని దశ వస్తుంది, అందుకు ఫిజియో థెరపీ ఒక్కటే ట్రీట్ మెంట్!" నా సలహా చెప్పాను.

"నాకంత టైం లేదు డాక్టర్! కొద్ది గంటలు నాతో ఎక్సర్ సైజ్ లు చేయించండి! ప్రోగ్రాం ఐన తరువాత హాస్పటల్ లో జాయిన్ ఔతాను!" అన్నది

కొన్ని గంటలు నిలబడడానికి అవసరమైన ఫిజియోథెరపీ చేయించాను.

అలాగే సంధ్య స్టూడియోకు వెళ్ళిపోయింది.

ఆ ప్రోగ్రాం పేరు ... "జయమ్ము నిశ్చయమ్మురా!".

సరిగ్గా మరునాడే రెండవ సారి హాస్పిటల్ కి వచ్చేసింది. ఆమెకు స్పీచ్ థెరపీ, వాయిస్ కల్చర్తో కొద్దిగా విడి విడిగా పొడి పొడిగా మాట్లాడే శక్తి ఇవ్వగలిగాము. వెళ్ళిపోతూ ఆమె పాడిన పాత నన్ను ఆలోచింప జేసింది.

"కష్టాలకోర్చుకున్ననే సుఖాలు దక్కునోయ్ ఈ లోకమందు సోమరులై ఉండకూడదు

పవిత్రమైన ఆశయాలు మరువకూడదు ..." పాడుతూనే ఆమె స్టూడియోకి తిరిగి వెళ్ళిపోయింది.

మరో ప్రోగ్రాం చేస్తూనే పదిహేను రోజులకు మళ్ళీ హాస్పటల్ కి వచ్చింది.

"డాక్టర్ నా కాళ్ళు నడవడానికి సహకరించడం లేదు. ఎక్కువ సేపు నిలబడలేక పోతున్నాను, ఐదు నిమిషాలకో సారి కూర్చోవాల్సొస్తోంది!" సంధ్య తన ఆరోగ్య పరిస్థితి వివరించింది.

"అమ్మా! ఇది వ్యాధి రెండవ దశ! ఐదు నిముషాలు కూడా నిలబడలేని దశ వస్తుంది, అందుకు ఫిజియో థెరపీ ఒక్కటే ట్రీట్ మెంట్!" నా సలహా చెప్పాను.

"నాకంత టైం లేదు డాక్టర్! కొద్ది గంటలు నాతో ఎక్సర్ సైజ్ లు చేయించండి! ప్రోగ్రాం ఐన తరువాత హాస్పటల్ లో జాయిన్ ఔతాను!" అన్నది

కొన్ని గంటలు నిలబడడానికి అవసరమైన ఫిజియోథెరపీ చేయించాను.

అలాగే సంధ్య స్టూడియోకు వెళ్ళిపోయింది.

ఆ ప్రోగ్రాం పేరు ... "జయమ్ము నిశ్చయమ్మురా!".

ఎందరో వికలాంగుల చేత ఆమె చేయించిన దశావతారఘట్ట వివరణ అది!

ఆత్మ విశ్వాఆసంతో కేవలం వాళ్ళు మాత్రమే పాల్గొన్న ఆ నృత్య నాటికలో అవయవలోపాలున్నా, అద్భుతమైన భావ ప్రకటనలతో, హస్త విన్యాసాలతో ప్రేక్షకులను అబ్బుర పరచారు, మత్స్య కూర్మ వరాహ నారసింహ మొదలైన అవతారాలలో నారసింహ అవతార ప్రదర్శనలోని భయానక భీభత్స కరుణ రసావిష్కరణలు చేసి జేజేలు పలికించింది.

నడవలేని స్థితిలో ఉంటూనే తాను కూడా ఓ వికలాంగురాలిగా మారి వారిని ప్రోత్సహించిన సమన్వయ పరచిన తీరు తెన్నులు సంధ్యకు నూరు శాతం మార్కులు ఇచ్చేశాయి. అది కేవలం నటన అనే భ్రమను కల్పించడంలో కృతకృత్యురాలైంది. వారి చేత చక్కని టైమింగ్ తో, సంగీతానికి అనుగుణంగా అభినయింపజేసిన తీరు, ఎక్కడా అవయవలోపం అవరోధం కాకుండా దశావతార ఘట్టాలను ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. అదే అదనుగా ఆ నృత్యకళాకారుల ఆసరా కోసం, ఆర్థిక సహాయం కోసం వినతుల వెల్లువ ఇప్పిస్తే ఎందరో వదాన్యులు క్షణాలలో ఆ స్టేజీ మీద వారికి సహాయమందించారు.

ఆ ప్రోగ్రాం ప్రసారమైన్ మర్నాడే మా ప్రొఫెసర్ సంధ్యకు రాబోయే వివరించిన దశలు జ్ఞప్తికి వచ్చాయి.

"డాక్టర్ నర్మదా! రెండవ దశ ఆమె కాళ్ళు నిలబడడానికి సహకరించవు. కేవలం వీల్ ఛైర్ కు మాత్రమే పరిమితమైపోతుంది! మూడవ దశ ప్రారంభం కాగానే ఆమె శరీరాన్ని రక్షించాల్సిన యాంటీబాడీలే ఆమె ఊపిరితిత్తుల మీద ప్రభావం చూపిస్తాయి. ఫలితంగా శ్వాస తీసుకోలెదు. ఒకటి మఱొకౌఊపిరితిత్తులు కాన్సర్ వ్యాధికి గురి కావచ్చు".

"అయితే ఆ దశ లోనే ఆమె హాస్పటల్ కు వస్తుందనమాట!" సాలోచనగా అన్నాను.

"తప్పకుండా వస్తుంది! రావాలి! మన కాన్సర్ నిపుణులు ఊపిరి తిత్తులకు ఆపరేషన్ కూడా చేస్తారు. తరువాతి దశలు అనూహ్యంగా ఉంటాయి. దిన దిన గండం .... నూరేళ్ళాయుష్షు ...." ఆయన నిట్టూర్చారు.

తాను వీల్ ఛైర్ కి పరిమితమైపోయానని ... అందులోనే ఉండి మఱో అద్భుత నృత్య నాటికను ప్రోగ్రాం చేయబోతున్నాననిఫోన్ చేసి చెప్పింది.

అసంకల్పితంగా ట్రైస్టాఫ్ లకి చెప్పకుండా ఉండలేకపోయాను.

అప్పుడే ఫోన్ లో మఱో పాట వినిపించింది.

"గాఢాంధకారమలుముకొన్న భీతి చెందకు ...

సందేహపడక వెల్గు చూపి సాగు ముందుకు

నిరాశలోన జీవితాన్ని క్రుంగదీయకు ..."

సరిగ్గా నెలరోజుల తరువాత ఆమె రూపొందించి పాల్గొన్న 'వీల్ ఛైర్స్ ' భరత నాట్యం సంచలనాలు సృష్టించింది.

"ఆంగికం, అభినయం, హస్తపాద విన్యాసం, శృతి లయానుగుణ నర్తనం పెరసి నాట్యమౌతుంది. అట్టి నాట్యాలలో కూచిపూడి, భరతనాట్యం, కధక్, కథాకళి, ఒడిస్సీ కొన్ని పేరెన్నిక గన్న నాట్యాలు! వానిని అన్ని అవయవాలు సక్రమంగా పని చేస్తున్న వారే అభినయించడం కష్టమనుకుంటే ... ఈ వికలాంగులు కేవలం వీల్ ఛైర్స్ కే పరిమితమై ఐదు విధముల నాట్యాలను అద్భుతంగా అభినయించడం మా 'జయమ్ము నిశ్చయమ్మురా' ప్రోగ్రాం లో రెండవది. అందౌలో

యాంకర్ గా నేనూ పాల్గొంటున్నానని" సంధ్య వీల్ ఛైర్ పైనే ప్రోగ్రాం ప్రారంభించింది. ఒక్కొక్క విభాగం పది నిముషాల చొప్పున ఏభై నిముషాల పాటు నన్ స్టాప్ గా జరిగిన ఐదు నాట్య వీల్ ఛైర్ ల విన్యాసాలు ప్రేక్షకుల చేత కేకలు పెట్టించింది. సెంటర్ లో తాను కూడా వీల్ ఛైర్ పై వారిని అనుసరిస్తూ, అనుకరిస్తూ అద్భుతంగా నిర్వహించిన సంధ్య సమన్వయం ఛానెల్ ప్రతిష్టను పెంచేసింది.

ఆమెను ఫోన్ లో అభినందించుదామనుకునేంతలో సంధ్య మళ్ళీ హాస్పటల్ లో అడ్మిట్ ఐపోయింది. మా ప్రొఫెసర్ అన్నట్లుగా ఆమె ఊపిరి తిత్తుల కన్సర్ తో ట్రీట్ మెంట్ కి వచ్చేసింది. కొద్ది రోజుల్లో కుడి లంగ్ కాన్సర్ ఆపరేషన్ పూర్తయిపోయింది. ఆమె డిస్చార్జ్ అవుతూ మరో పాట పాడేసింది.

"అలుముకున్న చికటిలో అలమటించనేలా .. కలతలకే లొంగి పోయి కలవరించనేలా

సాహసమను జ్యోతినీ చేకొనీ సాగిపో ...."

ఆపరేషన్ ఐన నెల రోజులకే ఆమె కాన్సర్ రోగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'ఆపరేషన్ కాన్సర్ ఔట్ ప్రోగ్రాం' ఆ వ్యాధిగ్రస్తుల జీవితాలలో జీవించాలనే ఆశలను చిగురింపజేసింది.

అందులో కాన్సర్ ఎందుకు వస్తుందో .. ఎన్ని దశలలో ఉంటుందో వివరించింది. ఏ దశలో కేన్సర్ ను జయించవచ్చునో .. చెబుతూ ఎన్ని రకముల కేన్సర్ వ్యాధులున్నాయో సోదాహరణంగా వివరించింది. కేన్సర్ జయించిన వారి వివరాలు సేకరించి వారు జయించిన విధానాలను కథలుగా చెబుతూ 'నేను సైతం కేన్సర్ ను జయించగలననే ఆత్మ విశ్వాసాన్ని వారిలో పాదు కొలిపింది. తాను బెడ్ పైనుండే ప్రోగ్రం చేస్తూనే 'ఉదయ సంధ్య ' ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపనకు అంకురార్పణ చేసింది.

మరో నెల రోజులకే ఎడమ లంగ్ ఆపరేషన్ కి హాస్పటల్ కి వచ్చింది. ఆపరేషన్ పూర్తైనా ఆమె శ్వాస తీసుకునే అవకాశం పోగొట్టుకుంది. ఆయాస పడుతూనే మాట్లాడుతోంది. మాటల్లో స్పష్టత కోల్పోయింది. ఎక్కువ సేపు వీల్ ఛైర్ లో సైతం కూర్చోలేక పోతోంది.

ఆ సమయంలోనే మరో ప్రోగ్రాం చేయడానికి సిద్ధమైపోయింది.

"ఈ స్థితిలో మళ్ళీ ప్రోగ్రాం చేయగలుగుతావా?" ఆశ్చర్యంగా అడిగాను.

"తప్పకుండా చేస్తాను డాక్టర్! పరిస్థితులు అనుకూలించకపోయినా ఒక రైటర్ ను పెట్టి నా హాస్పటల్ ఎక్స్పీరియన్సెస్ లన్నీ ఓ సజీవ సంచికగా పుస్తక రూపం లో పట్టుకు వస్తాను. నేను ఎదుర్కొంటున్న ఆరోగ్య ఇబ్బందులను అధిగమించి మరో అద్భుతమైన ప్రాజెక్ట్ రూపకల్పన చేసి ప్రసారం చేస్తాను! చూస్తుండండి! నన్ను దీవించండి డాక్టర్!' వీల్ ఛైర్ మీద హాస్పిటల్ నుండి వెళ్ళిపోతూ నమస్కరించింది.

"శుభం భూయాత్!" ఆశీర్వదించకుండా ఉండలేకపోయాను.

మరో ఇరవై రోజులకు ఉదయ సంధ్య ముఖం మాత్రం టీవీ పై కనిపిస్తూ ఓ వార్తా చిత్రం ప్రసారమైంది.

"అన్ని దానములలోనూ అన్న దానం గొప్పది! అంతకు మించి గొప్పది రక్త దానము. అన్న దానము ఎవరైనా, ఎక్కడైనా చేయవచ్చు! కానీ రక్తదానాన్ని కొందఱు మాత్రమే చేయవచ్చు. అందుకోసమే రక్తదాన శిబిరాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది! రక్తదానమంటేనే ఒక రకంగా ప్రాణదానం! ఎవరు ఎవరికి రక్తమును దానము చేయవలసిన విధానాన్ని వివరించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధానోద్దేశ్యం! సంధ్య టీవీ స్క్రీన్ పై అదృశ్యమైంది.

ఇంతలో ఓ ఊరిలోని ఓ వీధి టీవీ తెరపై కనిపించింది.

"అమ్మా దానం చేయండమ్మా!" ఓ మధ్య తరగతి మహిళ ఇళ్ళ ముందు నిలబడి అడుగుతోంది. ఆ ఇంటి తలుపులు తెరచుకోవడం లేదు. ఆమెను దూరం నుండి చూసే మిగిలిన ఇళ్ళ తలుపులు కూడా మూసుకుంటున్నాయి. ఎన్ని ఇళ్ళ ముందు ఆమె దానం అడుగుతున్నా ఒక్కరు కనికరించడం

లేదు. ఆమె సభ్యతా సంస్కారాలున్న ఆడబడుచులా కనిపిస్తూనే ఉంది. వేష ధారణ బట్టి చూస్తుంటే .. ఉన్నత కుటుంబీకురాలిలా కనిపిస్తూ ఉంది. ఇంతకూ ఏ దానం అడుగుతోందో .. అందఱూ ఇవ్వడానికి ఎందుకు సంకోచిస్తున్నారో అర్థం కాలేదు.

"రక్తం కావాలమ్మా! మా ఒక్కగానొక్క కొడుకు చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టడుతున్నాడు. వాడికి రక్త దానం చేయడానికి అడుగుదామని వస్తే .. ఎవఱూ తలుపులు కూడా తీయడం లేదు. చూస్తున్నారుగా!" ఆవేదనగా అంది.

"అంత అవసరమేమొచ్చిందమ్మా! ఒక్క సారి రక్తం ఎక్కిస్తే సరిపోతుంది గదా!"

"లేదమ్మా! వాడికి నెలకొక సారి రక్తం ఎక్కించాలమ్మా! లేకపోతే ప్రమాదం!" ఆమె వివరిస్తోంది!

"వాడు థెలస్సీమియా మేజర్ అనే జన్యుసంబంధ జబ్బుతో బాధ పడుతున్నాడు. వాడిలో సాధారణంగా జఱిగే రక్త కణాల ఉత్పత్తి జఱగదు. సమర్ధవంతంగా ఆక్సిజన్ ను గ్రహించగలిగే హీమోగ్లోబిన్ కు తగిన సామర్ధ్యం లేదు. అందుకే రక్త ఎక్కించాల్సి వస్తుంది. నెలకోసారి ఎక్కించకపోతే మరణానికి దగ్గఱౌతాడు".

అమ్మె కళ్ళు శ్రావణ మేఘాల్లా వర్షించసాగాయి.

"చూశారుగా! ఆమె మాతృ హృదయ ఆవేదన! ఆ వ్యాధి గురించి డాక్టర్లేమి అంటారో తెలుసుకుందాం!"

మరుక్షణంలో ఆమె ఓ ప్రఖ్యాత డాక్టర్ ను ఆ విషయం వివరించమని అడిగింది.

"సాధారణంగా ఎ, బి, ఒ, ఎబి గ్రూపులుగా విభజించబడిన రక్త వర్గాలున్న దాతలలో బ్, ఎబి గ్రూపుల వారు చాలా తక్కువగా ఉంటారు. ఆమె అబ్బాయి అటువంటి రక్తవర్గం కలిగి ఉంటాడు. అందుకే దాతలెవరూ ముందుకు రావడం లేదు. ఆ వ్యాధి ఉన్న వాడు సరిగ్గా ఊపిరి పీల్చుకోలేడు. రక్త హీనత, కామెర్లు, వ్యాధి నిరోధక శక్తి కోల్పోవడం మొదలైన లక్షణాలతో బాధ పడతాడు. రక్త మార్పిడి తప్ప మఱో చికిత్సా విధానం లేదు. దగ్గఱి సంబంధాలు చేసుకున్న వారిలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది!" డాక్టర్ విశ్లేషించారు.

"చూశారుగా! అటువంటి వారి కోసమే మన ఉదయ సంధ్య 'థెలస్సీమియా సంఘాన్ని ' ఛానెల్ సహాయంతో స్థాపించింది. వారికి అవసరమైన రక్త మార్పిడికి అనుగుణమైన అవకాశాలు కల్పించి ఎందఱి ప్రాణాలనో కాపాడుతోంది! హేట్సాఫ్! ఉదయ సంధ్య!"

ఇంతలో టీవీ ఛానెల్ ఆర్టిస్ట్ లూ మేనేజ్ మెంట్ వీల్ ఛైర్ కే పరిమితమైన ఉదయ సంధ్యను ఘనంగా సమ్మానించడం టీవీ తెరపై దర్శనమిచ్చింది! ఆ కార్యక్రమం ప్రసారమైన నాలుగు రోజులకే ఉదయ సంధ్య శ్వాస తీసుకోడానికి ఇబ్బంది పడే దశలో తిరిగి హాస్పటల్ కు వచ్చేసింది.

"ఏమైంది డాక్టర్!" ఉండబట్టలేక పరీక్షించిన స్పెషలిస్ట్ ని అడిగాను.

"డాక్టర్ నర్మదా! హృదయ భాగాన్నీ ఉదర భాగాన్నీ వేరు చేసి శ్వాసకి సహకరించే గొడుగు మాదిరిగా ఉండే 'డయాఫ్రం' పూర్తిగా సంకోచించడం సడలించడం మానేసింది. ఫలితంగా ఆమె కుడి ఊపిరి తిత్తి పూర్తిగా కుంచించుకుపోయింది. ఆమె సులభంగా శ్వాస తీసుకోలేదు. అందఱిలా పడుకుని నిద్ర పోలేదు. కూర్చుని మాత్రమే ఐదారు గంటలు నిద్రపోగలుగుతుంది. అదీ ప్రత్యేక వెంటిలేటర్ ఉపయోగించుకుని మాత్రమే నిద్రపోగలదు!" డాక్టర్ ఆమె సీరియస్ కండిషన్ వివరించారు.

"ఎంతకాలం బ్రతుకుతుంది డాక్టర్?"ఆదుర్దాగా అడిగాను.

"చాలా కొద్ది కాలమే బ్రతుకుతుంది!, అదీ ఆమె సంకల్పం మీద!"

ఆమె తనతో పాటు తెచ్చి చూపించిన అవార్డులను చూశాను.

"వికలాంగుల ఫౌండేషన్ వారిచ్చిన అవార్డు ... మెగసేసే అవార్డు ... గోల్డెన్ పీకాక్ అవార్డ్, థెలస్సీమియా సొసైటీ వారిచ్చిన అవార్డు మస్కులర్ డిస్ట్రోఫీ సొసైటీ వారిచ్చిన

అవార్డుతో పాటు ఆమె వ్రాసిన ఓ పుస్తకం నన్నాకర్షించింది. ఎక్కువ కాలం ఐ. సి. యు. లో ఉండి మానవ సంబంధ బాంధవ్యాలను ఆప్యాయతా అనుబంధ అనురాగాలను ప్రతిబింబించే ప్రేమ కథలు!"

"నేనెక్కువ కాలం బ్రతకనని చెబుతున్నారు కదా డాక్టర్! బ్రతుకుతాను .. బ్రతికి తీరుతాను!"ఆమె తల నిమిరి బయటకు వస్తున్న నాకు ఆమె పాట వినిపించింది.

"అగాధమౌ జలనిధిలోన ... ఆణి ముత్యమున్నటులే .., శోకాల మరుగున దాగి సుఖమున్నదిలే

ఏదీ తనంత తానే నీ దరికి రాదు ... శోధించి ... సాధించాలి. అదియే ధీర గుణం"

ఆమె సంకల్పమే మృత్యువును దగ్గరకు రానివ్వడం లేదు.

ఇటీజ్ ఎ మెడికల్ మిరకిల్ .. డాక్టర్ల ట్రీట్ మెంట్ కి అందని ఓ అద్భుతం!!



SIDDHENDRA KUCHIPUDI ART ACADEMY
FOUNDER AND ARTISTIC DIRECTOR: SWATHI ATLURI-GUNDAPUNEEDI
PHONE: 732-429-2948
EMAIL: SIDDHENDRAKUCHIPUDI@GMAIL.COM
WWW.SIDDHENDRAKUCHIPUDIARTACADEMY.COM
HTTPS://WWW.FACEBOOK.COM/SIDDHENDRAKUCHIPUDI

Balaji Flowers Usa



## తెలుగు కళా సమితి 2022 దీపావళి సంబరాలు

























# తెలుగు కళా సమితి ౨౦౨౨ దీపావళి సంబరాలు



# తెలుగు కళా సమితి 2022 దీపావళి సంబరాలు



# వైద్యుని తపన

డా || రమ్యశ్రీ:

పాతికేళ్ళపచ్చికాయపగులగా చేతకాక ఏమీచేయలేక చిన్న
కన్నీటిబిందువొకటి రాల్చినది నేనా ?

నిండైనపండుజీవితం పరమపదమందగా జీవనాడిలేదని
సూటిగచెప్పనేర్చిన ఘనత నాదా ?

ఆబ్రహ్మకీటజననీ !
నీ సూక్ష్మసుత నీ మానవసుతులను ఆహుతి చేయ చూడతగునా ?

పండుజీవితాలు నిండుగా నీ ఒడికి చేర్చక
పసిడి కాయలనేల నేలరాల్చుట ?

ఏ తల్లి ఓర్చునే ఈ కఠినత ?
జీవకోటినందున్న మాతృరూపిణి !

శరీరశాస్త్రముల విద్యనొసగిన వాణీ !
ఈనాడింత అచేతనత్వమలమనేల ?
వాడిపోతున్న వేడి తనువులసేదతీర్చనీయవేల ?
ప్రాణవాయువైన నీ

చైతన్యశక్తి పట్టు విడెచెనే !

జఠరాగ్నివైన నీ పోషక శక్తి సన్నగిల్లెనే !
ఇహపరములనోసిగే తల్లీ, ఇహములేకనే పరమందువా ?

ఈ బీభత్స రసప్రవాహానికి భాషయే భారమాయె !
ప్రాణమొదులు నాడు ప్రాణికి తనవారి పలుకు కరువుగనాయెనే !

రుద్రభూమిచేరిననాడు వదలవలసిన బాంధవ్యాలు వ్యాధితీరుటకై
వచ్చిననాడె వదవలసివచ్చెనె !

కాలునిభటులా? ఈ వింత తొడుగులలోనవైద్యులా ?
ముక్కులకట్టిన బంధాలతో ఊపిరి ఆడక
మరో ఊపిరి ఆడని ప్రాణికి గాలిగొట్టాలు
పెట్టాలన్న ఈ తపన ఆగదే !

గాలియంత్రాల ఊపిరులు ప్రాణవాయువులు కాలేకున్నాయే !
ఆబ్రహ్మకీటజననీ ! అంతమేది ?

---

# కరోనాకి వైద్యం

డా|| రమ్యశ్రీ:

వేదసారమే ఔషధ రసాయనమే !
ఉసిరికాయ సర్వవ్యాధి నివారణమే !

వేడి అన్నాన ఘృతధార తోడుగా ఆరగించి ఆస్వాదించి
రసనాడి రసాస్వాదనకుపక్రమించగా

రక్తకోశంక్రిమినిరోధక శక్తిని పుంజుకొనగా
ఖాళీ కంచం మళ్ళీ ఏదని మారడిగింది

ఈ మారు రసభరితంగా కొత్త నిమ్మ నాట్యం చేస్తూ
నోట్లోకి వస్తానంటోంది

నాసాటి లేదంటూ నాలికపై నృత్యం
నిమ్మలోని పులుపుకారాలు నవరసాలూ
మా వారసులేనంటూ ప్రదర్శిస్తున్నాయి

పరమార్థం అర్థం కావలంటే అల్లమే ఆస్వాదించాలంటూ
అరుదెంచింది అల్లంపచ్చడి !

రసాస్వాదనకు పైమెట్టు, నిర్వాణానికి
అసలు మెట్టు అని ఆవేశపడుతూ !

అసలు ధర్మంగా అర్థకామాలు తీర్చేదీ
తీర్చి పరమపదానికి సోపానం వేసేదీ

అల్లమేనని అన్నంతో అంటూ
కారణజన్మురాలినని కలిసిపోతోంది.

ఇంతింతై మరింతై రోగక్రిములపాలిట
ఉప్పెనంతై కరోనాలను సైతం కడతేర్చేంతై
త్రిశక్తి స్వరూపాలై కాపాడాయి కడకు వైద్యనారాయుణిడినే!

## ఈ అబ్బాయిల గతి ఇంతేనా?

కౌండిన్య తిలక్

"నమస్కారం పెద్ద శర్మ గారు!"

"రండి!దయచేయండి ! కబురు పంపితే నేనే వచ్చే వాడిని.కష్ట పడ్డారు" శివాలయధర్మ కర్త భీమయ్యగారిని సాదరంగా ఆహ్వానిస్తూ పలికాడు శివాలయ పెద్ద పూజారి పెద్ద శర్మ గారు.

"ఇందులో కష్టం లేదు. మా శివయ్యను దర్శించుకోవడం ఎంతో,మిమ్మల్ని దర్శించుకోవడం అంతే" అన్నాడు నవ్వుతూ

శర్మ కూడా నవ్వుతూ. "సెలవీయండి"అన్నాడు పెద్ద శర్మ.

"ఈ సారి మన ఆలయ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మా నాన్నగారు పోయి దశాబ్దం అయిన సందర్భంగా, ఆయన స్మారకార్థం మీరు చేసిన కార్యక్రమాలు మా ఇంటిల్లిపాదిని ఆనందింప చేశాయి. ఈ ఆనంద సందర్భంలో చంద్రునికో నూలుపోగులా యేదో మాకు తోచినది మీకు సమర్పించుకుందామని వచ్చాను" అంటూ తాను తెచ్చి పండ్లబుట్టలు,పట్టు వస్త్రాలు అక్కడపెట్టాడు.

"ఇపుడు ఇవన్నీ ఏందుకండి?అయినా నాకు రావలసినదంతా ముట్ట చెప్పారు కదా"

"అది మీరు చేసిన వృత్తికి ప్రతిఫలం. ఇది నా మనసుకు నచ్చిన బహుమానం. కాదనకండి" అన్నాడు. శర్మ కంటి భావాన్ని అర్థం చేసుకొని,అతని భార్య తాయారు వాటిని తీసుకొని లోనికి వెళ్ళింది.

"అన్నట్లు శర్మగారూ! మీ చేతుల మీదుగా ఎందరికో పెళ్ళిళ్ళు చేశారు. కానీ మీ చిన్న శర్మగారి పెళ్లి చేయడం లేదు"అన్నాడు అక్కడే నిలబడి ఉన్న వినాయక శర్మను చూస్తూ.

వినాయక శర్మకు అపుడెప్పుడో మూడు పదులు దాటాయి. బాగా చదువుకున్నాడు. మంచిఉద్యోగం వచ్చినా వదులుకొని తండ్రికి వారసత్వంతో పాటుగా గా వచ్చిన గుడిలో అర్చకత్వం చేస్తున్నాడు.చాలా కాలం నుండి అతనికి పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు.కానీ ఏవీ కుదరడం లేదు. తన పెళ్ళి ప్రస్థావన రావడంతో వినాయక శర్మ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. కాసేపటి తరువాత ధర్మ కర్త వెళ్ళిపోయాడు. శర్మ గారి భార్య , "ఊళ్ళో వాళ్ళంతా మన అబ్బాయి పెళ్లి గురించి అడుగుతున్నారు. సమాధానం చెప్పలేకపోతున్నాను"అన్నది

"నాకు మాత్రం వాడి వివాహం చేయాలని లేదా? దాదాపు ఏడు ఎనిమిది సంవత్సరాల నుండి సంబంధాలు చూస్తున్నాను. యేదీ ఒక్కటి కుదరడం లేదు"అన్నాడు అసహనంగా

"వాడికేమి తక్కువండి. బాగా చదువుకున్నాడు. కొంతకాలం ఉద్యోగం కూడా చేశాడు. మంచి అందగాడు. ఉండడానికి ఇల్లు ఉంది. నెలకు బాగానే ఆదాయం కూడా ఉంది. అయినా పెళ్లి కావడం లేదు" అంది బాధగా

"ఇవన్నీ ఉంటే సరిపోతుందా? మన వాడిది వైట్ కాలర్ జాబ్ కాదు. ఈ రోజుల్లో అమ్మాయిలకు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు,పెద్ద పెద్ద ఉద్యోగులు కావాలి. ఇల్లు,కారు,బ్యాంక్ బాలెన్స్ కావాలి. అమెరికాలో ఉండాలి. పంచె కట్టుకొని,పిలక పెట్టుకొని,గుడిలో గంట వాయించే అబ్బాయిలకు పిల్లను ఎవరిస్తున్నారు చెప్పు?"

"ఔను !మా పిన్ని కొడుకు పెద్దగా చదువుకోలేదు. ప్యాంట్ చొక్కా వేసుకొని బాగా ఉంటాడు. యేదో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. వాడికి వెంటనే సంబంధం కుదిరింది. వాడు మన అబ్బాయితోటి వాడే. వాడికి ఇద్దరు పిల్లలుకూడా"

"దీనికంతటికి కారణం నేనే. నేను చదువుకున్నాను,ప్రభుత్వ ఉద్యోగం కూడా వచ్చింది. మా నాన్న ఆదేశించగానే వారసత్వంగా వచ్చిన

గుడిని,పౌరోహిత్యాన్ని ఆశ్రయించాను. నా తరువాత స్వామి సేవ,ఈ గుడి యేమైపోతుందేమోనని భయపడి వీడిని ఇందులోకి లాగాను. దాని వల్ల ఇదిగో ఇట్లా శిక్ష అనుభవిస్తున్నాడు"

"వీడి వయసు ముదిరిపోతుందని, మగడు చనిపోయిన,విడాకులు తీసుకున్న అమ్మాయిల సంబంధాలు చూసే జనార్ధన్ గారికి మన వాడి వివరాలు ఇచ్చాను. ఒక వారం రోజుల తరువాత అతడు చెప్పింది విని నాకైతే ఏడుపు వచ్చింది"

"ఏమి చెప్పాడు?"

"మీ అబ్బాయి గుడిలో పూజలు చేస్తున్నాడని చెప్పగానే ఒక్క అమ్మాయి ముందుకు రాలేదు. మీరు వీలైతే వేరే కులం వాళ్ళని వెతుక్కోండి.వాళ్ళల్లో కూడా దొరుకుతారోలేదో?" అని చెప్పాడు

"చూడు తాయారు!మనం మన అమ్మాయి శారదకు సంబంధాలు చూసేప్పుడు నీవు యేమన్నావు? 'మీరూ,అబ్బాయి ఇద్దరూ గుడిలో పూజారులే. పూజారుల బ్రతుకులు ఎట్లా ఉంటాయో నాకు తెలుసు. మన అమ్మాయికి మాత్రం అర్చక వృత్తిలో ఉన్న వాడికి పిల్లను ఇవ్వవద్దు'అన్నావు. శారద కూడా పిలక పెట్టుకొని,పంచె కట్టుకోని పూజలు చేసే వాడిని పెళ్లి చేసుకోనని మొరాయించింది. దానితో మన తాహతుకు మించిన ఇంజనీర్ ను తెచ్చి ఘనంగా పెళ్లి చేశాము. ఈ రోజు అది అమెరికాలో ఉన్నది. విచిత్రమేమిటంటే అల్లుడు,మన అబ్బాయి ఇద్దరూ ఒకే చదువును చదువుకున్నవారు"

"మరి ఇపుడెలా అండి?"

"యేమి చేయాలో నాకూ అర్ధం కావడం లేదు. నేనూ తీవ్రంగా ఆలోచిస్తున్నాను?"

వంటింటిలో చేయవలసిన పనులు గుర్తుకురావడంతో శర్మగారి భార్య అక్కడి నుండి వెళ్ళిపోయింది. శర్మగారు కళ్ళు మూసుకున్నాడు. అతని ఆలోచనలు కొన్ని సంవత్సరాల కింద జరిగిన సంఘటనపైపు మళ్ళాయి.

"నేనూ చదువుకున్నాను. కాస్తోకూస్తో ఆధునిక భావాలు ఉన్నవాడిని. నీవు మన కులం కాని అమ్మాయిని ప్రేమించాను,పెళ్ళి చేసుకుంటాను అని అడుగుతుంటే కాదన లేను. కానీ............."అంటూ తన ప్రేమ,పెళ్లి ప్రస్తావన తెచ్చిన వినాయక శర్మ వైపు చూస్తూ అన్నాడు పెద్ద శర్మగారు.

"కానీ... యేమిటి నాన్నా?"

"పాత,కొత్తతరాల మధ్య నలిగిపోయే తరానికి ప్రతినిధిని నేను. ఈ తరం వాళ్ళలా పూర్తిగా పూర్వ సంప్రదాయాలను వదులుకోలేను. అలాగని వాటిని పట్టుకొని వేళ్లాడలేను. పాత విషయాలన్నింటిని ప్రశంసించలేను.

ఆధునికతను,అభ్యుదయాన్ని పూర్తిగా స్వాగతించలేను. ప్రతి విషయంలో ద్వంద్వం తో చస్తున్నాను. నీకు తెలుసు మనకు వారసత్వంగా గుడిలో అర్చకత్వం,ఊరిలో పౌరోహిత్యం వచ్చాయి. ఒక వేళ నీవు కులం కాని అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే,గుడికి ఊరికి దూరమవుతాం. సంఘంలో చులకనై పోతాం. నలుగురిలో నవ్వులపాలు అవుతాం. ఈ వృత్తిలో లేకుంటే పెద్దగా సమస్య ఉండేది కాదేమో?కానీ వృత్తిలో ఉంటూ తద్భిన్నమైన పనులు చేయలేము"

"పోనీ నీవు పెళ్ళి చేసుకొని మాకు దూరంగా వెళ్లిపో నాన్నా!" అన్నది తాయారు

"చూడు తాయారు! వాడు పెళ్లి చేసుకొని వెళ్ళిపోతే పోవచ్చు. బాగానే ఉంటుంది,కాని నా తదనంతరం ఈ గుడిని ఎవరు చూస్తారు? ఈ ఆలయం,ఈ స్వామి మనకు అన్నం పెట్టే ఉద్యోగం కాదు. తరతరాలుగా వస్తున్న బాధ్యత. మన కుటుంబానికి నిర్దేశించబడిన ధర్మం. బాధ్యతను,ధర్మాన్ని వదిలి దైవాపచారం,ధర్మ భ్రష్టత్వం పొందుదామా?"

"మరి వాడి పరిస్థిత ఏమిటి?" అన్నది తాయారు దీనంగా కొడుకు వైపు చూస్తూ.

" నేను కఠినంగా మాట్లాడుతున్నాను నిజమే. కాని ఈ వృత్తిలో ఉన్న వారు మిగిలినవారిలా సుఖభోగాలకు,ఐచ్ఛిక

ప్రవర్తనలకు లోను కాకూడదు. వేషధారణ,ఆహార విహారాలలో పద్ధతిగా శాస్త్ర బద్ధంగా ఉండాలి. కోరికలకు,వాంఛలకు దూరంగా ఉండాలి. మన కులంలోనే ఒక పిల్లను తెచ్చి పెళ్లి చేద్దాము"

"నాన్నా! పెద్దలను ఎదిరించేంతటి వాడిని కానీ, ముఖ్యంగా సౌభాగ్యంగా లభించిన స్వామి సేవను వదులుకునేంత అల్పుణ్ణి కానీ కాను. యేదో ఆవేశంలో అనాలోచితంగా మీ ముందు ఈ ప్రస్థావన తెచ్చాను. ఇంతకు ముందు మీరు చెబితే ఉద్యోగం వదిలి వేశాను.ఇపుడు ప్రేమనుకూడా వదిలిపేస్తాను. ఇక అక్కడితో ఈ విషయాన్ని వదిలివేద్దాము"

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" ఆలోచిస్తున్న భర్తను ప్రశ్నించింది తాయారు

"పిల్లవాడి ప్రేమను దూరం చేసి చాలా సంవత్సరాలైంది. వాడు మన మాట విని పెళ్ళీడు దాటిపోయిన దశకు వచ్చాడు. వాడికి చెప్పకుండా మనం చేసే ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. సంబంధాలు మన గుమ్మం దాకా వచ్చి వెనక్కి వెళ్లిపోతున్నాయి. పిలకపూజారిని చేసుకోవడానికి ఒక్క అమ్మాయి ముందుకు రావడం లేదు. సంబంధాల విషయాల్లో మన వైఫల్యాలు వాడికి తెలియకుండా జాగ్రత్త పడుతున్నా , యేదో రకంగా వాడికి తెలిస్తే తెలిసి ఉండవచ్చు.చూస్తుంటే వాడు బ్రహ్మచారిలా మిగిలిపోయేట్లు ఉన్నాడు"

"మరెలాగా?ఇంటికి కోడలు రావద్దా?" అన్న తాయారు ప్రశ్నకు కాసేపు కళ్ళు మూసుకొని మౌనం వహించిన శర్మగారు, యేదో ఆలోచన వచ్చిన వాడిలా కళ్ళు తెరిచాడు. ఇంతలో అక్కడికి వినాయక శర్మ వచ్చాడు.

"వినాయకా!ఇలారా!నీతో మాట్లాడాలి"

"చెప్పండి నాన్న!"

"చాలా కాలం కింద నీవు నాతో "ఒక అమ్మాయిని ప్రేమించాను, పెళ్లి చేసుకుంటాను. కానీ ఆ అమ్మాయి మన కులం కాదు " అని చెప్పావు. అప్పుడు నేను గుడి,పౌరోహిత్యం, సంప్రదాయం లాంటి మాటలు చెప్పి నీ ప్రేమను నిరోధించాను. ఇపుడు నేను తెలుసుకున్నాను. మన ఇళ్ళల్లో అర్చక వృత్తిలో ఉన్న అబ్బాయిలకు అమ్మాయిలు కరువు అయ్యారని. నన్ను క్షమించు. ఒకవేళ ఆ అమ్మాయి నీకోసం ఇంకా వేచి ఉంటే పెళ్లి చేసుకో లేదా కులాంతర,మతాంతర వివాహం చేసుకో. ఇక గుడి,పౌరోహిత్యం అంటావా? నా తదనంతరం యేది ఎలా జరిగితే అలా జరుగుతుంది"అన్నాడు

ఆ మాటలకు వినాయక శర్మ నవ్వుతూ, " చాలా ఆలస్యమైనది నాన్నా! చాలా కాలం కింద ఆ అమ్మాయికి వివాహం జరిగింది. పోయిన నెలలో ఆ అమ్మాయికి రెండవ కొడుకు పుడితే నేనే వెళ్ళి బారసాల మంత్రాలు చదివి వచ్చాను. ఇపుడు యే అమ్మాయిని చూసినా గుడిలో అమ్మవారిలా కనిపిస్తున్నారు. ఇక నన్ను మళ్ళీ ఆ రొంపిలోకి లాగకండి. ఇక ఈ ఇంటికి వంశాంకురామే కావాలి అనుకుంటే మన కులానికి చెందిన, మన అభిప్రాయాలను గౌరవించే కుటుంబాల నుండి ఒక పిల్లవాడిని దత్తత తీసుకుందాము.మన తదనంతరం వాడూ పురహితం కోరుతూ పౌరోహిత్యం చేస్తే వాడికి పెళ్లికాదు. వాడూ ఒక పిల్ల వాడిని దత్తు తెచ్చుకుంటాడు. ఇది ఇలా సాగాల్సిందే. మా గతి ఇంతే " అంటూ నిర్వేదంగా మాట్లాడాడు. "అంత కఠినంగా,నిష్టూరంగా మాట్లాడకు నాన్నా" అన్నది తాయారు

"నాకెవరి మీద కోపం లేదు. వాస్తవాలను మాట్లాడుతున్నాను. వస్తాను స్వామి సేవకు వేళ అయింది" అంటూ అక్కడి నుండి వెళ్ళి పోయాడు.

"మన ఇళ్ళల్లో 'ఈ అబ్బాయిల గతి ఇంతేనా?' అంటూ, వెళ్లిపోతున్న శర్మను తల్లిదండ్రులు అలాగే చూస్తుండిపోయారు.

## ఆఖరి కోరిక

సనాతని వెంకు

నిస్సత్తువ నిర్మోహమాటంగా బాహాటమౌతుంది
నిస్సహాయత అట్టహాసంగా నిట్టూరుస్తుంది
నిర్వేదం వేదమై నాదమై వినిపిస్తుంది
నిస్తేజం వసివాడి మసకబడి కనిపిస్తుంది

బాల్యోపచారాలు
బిడ్డల గడ్డాలు మరచిపోలేదు
ఇంట్లో అడ్డాలెందుకని
అంపకాలతో మరీ సాగనంపారు

ఈ దేహం కళావిహీనమైంది
ఆపాదమస్తకం ముడుతల మయమైపోయింది
ఒకప్పటి శక్తి యుక్తులు ఇప్పుడు లేవు
అందుకేనేమో అక్కర్లేని వస్తువుల జాబితాలో మేము!

రాలిపోయే శరీరాలివి
మసకబారిన ముసలివి!
కాటికి కాలు చాపింది వయస్సు
ఆప్తుల కోసమే ఈ ఆర్తుల తపస్సు!!

ఎదురు చూపులు ఫలించవని తెలిసినా
తలొంచదు మది
వదలి వెళ్ళిన వారి రాకకై
ఎదను పరచి ఎదురు చూస్తుంది హృది

ఆకలికి అమ్మై, ఆటలకు బొమ్మై
ఆఖరికి ఏమయ్యామో తెలియని
అయోమయంలో, అమాయకత్వంలో
అడుగులేస్తున్నాయి మూడు కాళ్ళు

కాడు రమ్మని ఊరు పొమ్మనే
కడపటి రోజుల్లో గడప దాటించిన
కడుపున పుట్టిన బిడ్డలను
కడసారి చూడాలంటున్నాయి వేయి కళ్ళు

CITIAIR

BHOG






Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** (732) 744-3763
**Cell:** (732) 319-8758
**ntheivakuma@ft.newyorklife.com**

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

# తెలుగు కళా సమితి
## Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org


**New Jersey, USA**



# సంక్రాంతి సంబరాలు



# Sankranthi Sambaralu



**On January 22, 2023 (Sunday)**
**from 10:00 am to 4:00 pm EST**

At John Adams Middle School
1081 New Dover Rd, Edison, NJ 08820



*College admissions Counseling by an Expert*

## COMPETITIONS

- Sankranthi Vantalu (Cooking)
- Rangoli (Muggulu)
- Posters/Collage
- Fancy Dress
- Telugu Text Reading
- Telugu Speaking
- Mono action in competition

## PARTICIPATION

- Vocal (Folk, Light Music )
- Dances (Folk, Movie & Group Kolatam)
- Telugu Skits (Group of minimum 4 required for the above categories)
- Bommala Koluvu

**Last date to Register: January 13, 2023**

Scan for Competitions:

Free Lunch

**Fee for Competition & Participation:**
**$10 (members) & $12 (non-members)**

Scan for participation:

Register for Competitions: https://tinyurl.com/tfas2023SankranthiCompetitions

Register for Participation: https://tinyurl.com/tfas2023SankrantiParticipation

**For additional information:**

Madhu Rachakulla: (201) 312 1305
Srinivas Cheruvu: (732) 447 6686
Jyothi Kamarasu: (609) 578 8606
Anu Dasari: (908) 907 1502
Bindu Yalamanchili: (908) 240 3167
Venkata Satya Tata: (973) 985 3409
Ravi Annadanam: (917) 355 5503
Sudha Devulapalli: (732) 331 9313
Naga Mahendar Velishala: (732) 429 6025

**Media Partners:**

digitalaya • +91 9246578478